

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 17 జూలై 2024 12 పేజీలు

వీరుల త్యాగానికి ప్రతిరూపం

## మొహర్రం పండుగ

### - కుల మతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు

సూర్య, వీణవంక

మొహర్రం పండుగను అత్యంత పవిత్రంగా ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో వీణవంక మండల ప్రజలు జరుపుకుంటారని, వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలోనే కాక వివిధ గ్రామాలలో ప్రతి ఏటా ఘనంగా జరుగుతుందని మొహర్రం కమిటీ మెంబర్స్ తెలిపారు.

2 లో



హుజురాబాద్‌లో

## అర్ధరాత్రి అగ్ని ప్రమాదం

- 70 లక్షల ఆస్తి నష్టం

- వ్యాపారులను పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు

8 లో

సూర్య, హుజురాబాద్









## నేడు తొలి ఏకాదశి పర్వదినం



### - చాతుర్మాస దీక్షలు ప్రారంభం

2 లో

సూర్య, హుజురాబాద్.

హిందువులు తమ ఆరాధ్య దైవమైన విష్ణుమూర్తిని భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా పూజించుకునే రోజు తొలి ఏకాదశి. ప్రతి ఏడాది ఆషాడ మాసంలో శుక్లపక్షంలోని 11వ రోజున వచ్చే ఏకాదశిని “తొలి ఏకాదశి “ గా పిలుచుకుంటారు. తొలి ఏకాదశిని , శయన ఏకాదశిగా, సర్వేశం ఏకాదశిగా పిలుచుకుంటారు. ఈ రోజును విష్ణుమూర్తికి అంకితం చేసే పరమ పవిత్రమైన రోజుగా భావిస్తారు.




“వందమంది దోషులు
తప్పించుకున్న పర్లేదు..
కానీ ఒక్క అమాయకుడికి
అన్యాయం జరగద్దు”
“న్యాయాన్ని ఖండించకు”
“అన్యాయాన్ని సహించకు”

జ్యుడీషియల్ ఆఫీసర్లకు, న్యాయవాద సోదరులకు, కక్షిదారులకు

అంతర్జాతీయ న్యాయవాద దినోత్సవ శుభాకాంక్షలు



సామల రాజేంద్రప్రసాద్

న్యాయవాది - “సూర్య” రిపోర్టర్

సంయుక్త కార్యదర్శి - బార్ అసోసియేషన్ సుల్తానాబాద్



# నేడు తొలి ఏకాదశి పర్వదినం

**సూర్య, హుజురాబాద్.**

ప్రతి ఏడాది శుక్లపక్షం కృష్ణపక్షం లలో వచ్చే ఏకాదశలు 24 ఉంటాయి. వాటిల్లో ఆషాడ మాసం శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశిగా పరిగణిస్తారు. ఆషాడ మాసం వచ్చిందంటే హిందువులకు పండుగలు ప్రారంభమవుతాయని ఒక విశ్వాసం . అందులో ముందుగా వచ్చే పండుగను తొలి ఏకాదశి గా పరిగణిస్తారు. ఈ పండుగకు అధిక ప్రాధాన్యత ఉంది ఈ రోజున లోకరక్షకుడైన, స్థితి కారకుడైన విష్ణుమూర్తిని పూజిస్తే మనం కోరుకున్న కోరికలు ఖచ్చితంగా తీరుతాయని హిందువుల నమ్మకం .

**శయన ఏకాదశి::-**

దేవదేవుడైన విష్ణుమూర్తి పాలసముద్రంలో ఆదిశేషునిపై శాంతి తీసుకొని శయనిస్తాడు. కాబట్టి దీనిని శయన ఏకాదశి గా కూడా పిలుస్తారు. ఈ ఏకాదశి రోజున భక్తులు చాతుర్మాస దీక్షలు ఆరంభిస్తారు . విష్ణుమూర్తి నాలుగు నెలల పాటు ఆదిశేషుపై యోగ నిద్రలో ఉంటారని విశ్వాసం. విష్ణుమూర్తికి అత్యంత ప్రీతిపాత్రమైన తులసి చెట్టు. అందుకే తొలి ఏకాదశి నాడు మహిళలు తల స్నానం చేసి తులసి చెట్టు చుట్టూ ప్రదక్షిణ చేస్తారు ఇంతే కాకుండా స్వామివారికి తులసి దళాన్ని అర్పిస్తారు. తొలి ఏకాదశిన హిందువులు తమ ఇంటిని శుభ్రం చేసుకుని తల స్నానం చేసి దేవతా విగ్రహాలను చక్కగా అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ రోజున భక్తులకు విష్ణుమూర్తి షయన పాన్పుపై దర్శనమిస్తారు. తొలి ఏకాదశి రోజున విష్ణుమూర్తికి పూజలు చేయడం వల్ల విష్ణుమూర్తి అనుగ్రహం తో పాటు, లక్ష్మీ కటాక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం. తొలి ఏకాదశి రోజున చాలామంది భక్తులు ఉపవాసం చేస్తారు మాంసం, ఉల్లి, వెల్లుల్లి భోజనంలో ఉపయోగించరు. వీటిని తినడం వల్ల మనసు ప్రతికూల ఆలోచనలకు వెళుతుందని పెద్దలు చెప్తారు. ఏకాదశి నుండి సూర్యుడు దక్షణాయనం దిశలో మనకు కనిపిస్తాడు. కాగా హిందువులు తొలి ఏకాదశిని మొదటి పండుగగా భావించి ఇంట్లో పిండి వంటలు చేసుకుని కొత్త పనులు ప్రారంభించడం చేస్తారు..

# వీరుల త్యాగానికి ప్రతిరూపం మొహర్రం పండుగ

**సూర్య, వీణవంక**



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహర్రం పండుగను తెలుగు ప్రాంతాల్లో పీర్ల పండుగ అంటారు. షియా తెగ వాళ్ళు ఈ పండుగను పాటిస్తారు. దైవప్రవక్త ముహమ్మద్ గారి మనమళ్ళు హసన్, హుస్సేన్ ల వీరోచిత ప్రాణత్యాగాన్ని జ్ఞాపకం చేసుకుంటూ పీరుల్ని ఊరేగిస్తారు. రక్తం కారేలా ఒళ్ళు కోసుకుంటారు. కొరడాలతో కొట్టుకుంటారు. నిప్పుల గుండం తొక్కుతారు. పీరుల్ని పీర్లచావడిలో ఉంచుతారు. ఇందులో హిందువులు కూడా ఎక్కువగా పాల్గొంటారు. ఇస్లాంలో ఇలాంటి హేతువులేని విషయాలను మూలం చేసుకునే పండుగలకు స్థానం ఇవ్వరు కాబట్టి ఈ పీర్ల పండుగకు వ్యతిరేకంగా ఫత్వాలు ఉన్నాయి. అందుకే ఈ విషయం నిషిద్ధం అని తెలిసే కొద్దీ ఈ పండుగను ఆచరించే ముస్లిముల సంఖ్య తగ్గుతోంది. “ ఊదు వేయందే పీరు లేవదు “ ఊదు అంటే సాంబ్రాణి పొగ, పీరమ్మ, పీరుసాయిబు అనే పేర్లు తెలుగునాట ప్రసిద్ధి.

**పీర్ల పండుగ చరిత్ర....**

మొహర్రం మాసం ఆరంభం రోజున ఇస్లామ్ నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఇది అరబ్బీ క్యాలెండర్ యొక్క మొదటి నెల. ప్రాచీన కాలంలో అరబ్బులు (అరేబియాలోని యూదులు, క్రైస్తవులతో సహా) ఈ క్యాలెండర్ ను వాడేవారు. ప్రాచీనకాలంలో ఆషూరా దినం, అనగా మొహర్రం యొక్క పదవ తేదీని, అనేక సాంప్రదాయక గుర్తుల కనుగుణంగా పర్వముగాను పండుగగానూ జరుపుకునేవారు. 14 శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం, మానవ హక్కుల కోసం జరిగిన చరిత్రాత్మక పోరాటం ‘ మొహరం ‘. ఈ పేరు వినగానే పీర్లు, నిప్పుల గుండాలు, గుండెలు బాదుకుంటూ ‘ మాతం ‘ చదవటాలు గుర్తుకొస్తాయి. మొహర్రం జరిగే పది రోజులు విషాద దినాలే కాని, ఎంత మాత్రం పర్వదినాలు కావు. సా.శ. 632లో మహమ్మద్ ప్రవక్త (స) పరమపదించారు. ప్రజలు ప్రజాస్వామ్య రీతిలో తమ ప్రతినిధుల్ని ఖలీఫాలను ఎన్నుకోవాలి. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్, హజ్రత్ ఉమర్, హజ్రత్ ఉస్మాన్, హజ్రత్ అలీ ఈ విధంగా ఎన్నికైన ఖలీఫాలే. ఇమామ్ హసన్, ఇమామ్ హుసైన్ - ఇరువురు దైవ ప్రవక్త మహమ్మద్ (స) మనవలు. హజ్రత్ అలీ తనయులు. హజ్రత్ అలీ తరువాత ప్రజలు ఇమామ్ హసన్‌ను ప్రతినిధిగా ఎన్నుకొన్నారు. అప్పుడు సిరియా ప్రాంత గవర్నర్ మావియా. అతనిలో అధికార దాహం పెరిగింది. కత్తితో రాజ్యాన్ని హస్తగతం చేసుకోవాలని కుట్ర పన్నాడు. యుద్ధం ప్రకటించి ఇమామ్ హసన్‌ను గద్దెదించాలనుకొన్నాడు. యుద్ధంలో పాల్గొంటే అమాయక సోదర ప్రజలు ప్రాణాలు కోల్పోతారనే బాధాతప్త హృదయంతో రణ నివారణ కోసం ఇమామ్ హసన్ ప్రజలు తనకు కట్టబెట్టిన పదవిని త్యజించారు. మావియా కుట్ర ఫలించింది. అయితే కొద్ది వ్యవధిలోనే హసన్ విషప్రయోగానికి గురై హతులయ్యారు. నిరంకుశంగా మావియా తన కుమారుడు యజీద్‌ను రాజ్యాధికారిగా అనంతరం నియమించాడు. ఇస్లామీయ ధర్మశాస్త్రాన్ననుసరించి సంప్రతింపులే సమస్యల విమోచనకు మార్గాలు. చర్చల కోసం ఇమామ్ హుసైన్ రాజధాని కుఫాకు బయల్దేరారు. యజీద్‌కు విషయం తెలిసింది. పాషాణ హృదయుడైన అతడు ఇమామ్ హుసైన్‌ను మార్గం మధ్యలో అడ్డుకొని లొంగదీసుకోవడానికి సైన్యాన్ని పంపాడు. ఇమామ్ పరివారాన్ని కర్బలా అనే చోట అడ్డగించి యజీద్‌ను రాజుగా అంగీకరించమని సైన్యాధిపతి హెచ్చరించాడు లేదా యుద్ధానికి సిద్ధపడమన్నాడు. మిత్రులు, కుటుంబ సభ్యులు, స్త్రీలు, పిల్లలు కలసి మొత్తం 72 మంది ఇమామ్ హుసైన్ వెంట ఉన్నారు. పది రోజులు యుద్ధం జరిగింది. ఇమామ్ హుసైన్ పరివారం స్వల్పమైనా వీరోచితంగా పోరాడి అశువులు బాసింది. పదోరోజు హుసైన్ ఒక్కరే మిగిలారు. శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ కోసం శత్రువునడిగి కొన్ని నిమిషాలు అనుమతి పొందారు. ప్రార్థనలో నిమగ్నమై ఉండగా శత్రువులు భీరువులై ఇమామ్ హుసైన్‌ను వెన్నుపోటు పొడిచి సంహరించారు. మొహర్రం పది రోజులు విషాద దినాలు. తెలుగు ప్రాంతాల్లో, మరీ ముఖ్యంగా నిజాం పాలిత ప్రాంతాల్లో మొహర్రం పండుగను ముస్లిములే కాక అన్ని వర్గాల ప్రజలూ జరుపుకోవడం వందలాది ఏళ్ళుగా సాగుతోంది.

యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య 1830 జూన్ 29న నిజాం పాలిత ప్రాంతాల్లో ప్రారంభమైన మొహర్రం పండుగను తాను రచించిన కాశీయాత్ర చరిత్రలో అభివర్ణించారు. ఆయన హైదరాబాద్ ప్రాంతంలో జరిగిన మొహర్రం పండుగ వైభవాన్ని ఇలా వర్ణించారు. షహరు(హైదరాబాదు)కు కంచికి గరుడసేవ ముఖ్యమైనట్టుగా ఆ మొహర్రం పండుగ ప్రబలమైన యుత్సవము. ఆ యుత్సవ కాలములో పరమాత్ముని చైతన్యము ఆ షహరులో నెక్కువగా ప్రకాశించుటచేత అనేక వేలమంది యితర మతస్థులుగా నుండేవారు కూడా షహరుకువచ్చి ఆ తొమ్మిదో దినము మొదలు ఆఖరువరకు నుంచున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ గౌరవ అధ్యక్షులు మహబూబ్ అలీ, అధ్యక్షులు రజాక్, ఉపాధ్యక్షులు అమర్, సభ్యులు హాజీమియా, బందేఆలీ, రోషనలి, సర్వర్, పోచయ్య, ఆరిఫ్, హుస్సేన్ అలీ, ఇమ్రాన్, అన్వర్, రహీం రాజు, చోటుమియా, అప్పు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి సహాయం అందజేసిన పేరం కిషన్

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండల పరిధి రాగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సింగసాని వెంకటేష్ కాన్సర్ వ్యాధితో ఇటీవల మరణించారు. వెంకటేష్ తల్లి కూడా కొన్ని రోజుల క్రితం చనిపోయారు. ప్రస్తుతం తండ్రి ఒక్కరే ఉండగా నిరుపేద కుటుంబం కావడంతో తనవంతుగా రాగంపేటకు చెందిన పేరం కిషన్ వారి తల్లిదండ్రులు పేరం గంగమ్మ- పేరం బక్కయ్య, భార్య పేరం విజయలక్ష్మి ల జ్ఞాపకర్థం పేరం కిషన్,వారి కుమారుడు-కోడలు పేరం సురేందర్ -సౌజన్య లు తాజా మాజీ గ్రామ సర్పంచ్ మామిడి లత -రాజేశం ఆధ్వర్యంలో సింగసాని కొమురయ్యకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మామిడి లత రాజేశం మాట్లాడుతూ ఇప్పటివరకు 14 నిరుపేద కుటుంబాలకు ఆయన ఆర్థిక సహాయాన్ని అందించారని కిషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల శంకర్,సింగసాని కొమురయ్య, జక్కి కుమార్, సింగసాని సంతోష్, అశోక్,దురుమట్ల తిరుపతి, కొమురయ్య,పోచయ్య, అమరగని కొమురయ్య, దీకొండ రమేష్,రాజయ్య పాల్గొన్నారు.





# హజరత్ షేర్ అలీ బాబా దర్గా ఉర్సు ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరంలోని ఎనిమిదవ డివిజన్ అలుగునూర్ రెవెన్యూ పరిధిలోని తీగల వంతెన ప్రక్కనగల హజ్రత్ సయ్యద్ షేర్ అలీ బాబా 61వ ఉరుసు ఉత్సవాల గోడపత్రికను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ లు ఆవిష్కరించారు. ఈఉరుసు ఉత్సవాలు ఈనెల 23, 24 తేదీల్లో నిర్వహిస్తామని దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ చెప్పారు. గత 60 సంవత్సరాలుగా మొహల్ల నుంచి సందల్ గంద లేపనం మహోత్సవం ర్యాలీగా కేబుల్ బ్రిడ్జి మీదుగా దర్గాకు చేరుకుంటుందని చెప్పారు. గతంలో శాసహేబ్ వీధికి చెందిన దివంగత హాజీరాబీ సందెలను తీసుకెళ్లే వారిని ఆమె మరణాంతరం ఆమె వారసులతో పాటు దర్గా కమిటీ చెందిన పెద్దలు వాజిద్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉరుసు ఉత్సవాలకు వచ్చే వందలాదిమంది ప్రజలకు, ప్రతియేటా షాసాహేబ్ వీధికి చెందిన సయ్యద్ నదిముద్దీన్ ఖాద్రీ ఆయన సోదరుల తరఫున అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో.. టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ సమద్ నవాబ్, దర్గా కమిటీ నాయకులు మౌలాన అలీమోద్దీన్ నిజామీ, లయిఖ్ ఖాద్రి, యూసుఫ్, నదీమోద్దీన్ ఖాద్రి, అబ్దుల్ సలాం, ఇర్ఫాన్, ఆయుబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వృద్ధునికి గాయాలు

**సూర్య, వీణవంక**



గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధునికి గాయాలైన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలంలోని శ్రీరాముల పేట - జంగంపల్లి గ్రామాల మధ్య గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో జంగంపల్లి గ్రామానికి చెందిన మడిపల్లి మొగిళి (70) అనే వృద్ధునికి గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన మొగిళి ని హాస్పిటల్ కు తరలించారు.

# చొప్పదండిలో ముగిసిన ఆషాడ గుప్త వారహీ నవరాత్రులు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోగల శ్రీ రాజశ్యామలా పూజాపీఠం లో గత 4 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఆషాఢ గుప్త వారాహీ నవరాత్రులు మంగళవారం తో ముగిశాయి. పీఠవ్యవస్థాపకులు ,శ్రీ విద్యోపాసాకులు బ్రహ్మ శ్రీ పోలోఝ చరణాచార్యులు చేత అత్యంత వైభవంగా మహా వారాహీ రూపంలో పూజలందుకొన్నది.చివరి రోజున అమ్మవారికి శ్రీ వారాహీ స్నపన, మూలమంత్ర అనుష్ఠానం, వారాహీవిద్యా పారాయణములు, శ్రీ వారాహీ ఆవరణార్చన, సహస్రనామార్చన, వారాహీవిద్యా హెూమం, దశ వారాహీ హెూమము, నీరాజన మంత్రపుష్పములు, దర్బారు సేవ నిర్వహించగా మహిళలు లలితా పారాయణం చేశారు.అనంతరం భక్తులకు ఆశీర్వచనం ,తీర్థ ప్రసాదాలు యివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పురప్రముఖులు , భక్తులు అధికంగా పాల్గొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు.



# కాంగ్రెస్ , బిఆర్ఎస్ మైనార్టీ నాయకులవి మతిలేని వ్యాఖ్యలు

**- బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ అభివృద్ధి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను అన్ని పార్టీల నేతలు కలుస్తుంటే, కొంతమంది కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు అక్కసు వెళ్లగకుతున్నారని , తమ స్వార్థ రాజకీయాల కోసం బండి సంజయ్ కుమార్ పై పనికిమాలిన విమర్శలు చేస్తూ ముస్లిం సమాజాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని , దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ అన్నారు. సోమవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ ఈద్గా, మసీదుల విషయంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడిన వ్యాఖ్యలను కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నేతలు వక్రీకరించి ముస్లిం సమాజాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నాలు చేయడం మంచిదిక దన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అన్ని వర్గాల ప్రజలు, ఇతర పార్టీల నేతలు కలుస్తున్నారన్నారని, ఇందులో ముఖ్యంగా కరీంనగర్ అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందించాలని కేంద్ర మంత్రిని కోరుతు అనేకమంది విజ్ఞప్తులు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్డీఏ బిజెపి ప్రధాని మోదీని ఎందుకు కలుస్తున్నారో అలాగే ఇతర పార్టీల నేతలు కూడా కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలిస్తే దాన్ని కూడా రాజకీయం చేయడం అవివేకమన్నారు. ఇందులోకేవలం ఎంఐఎం , బిజెపి టార్గెట్ గా కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నేతలు పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ లు పరస్పరం విమర్శలు చేసుకునే పరిస్థితుల్లో లేరని, రెండు పార్టీలు కలిసిపోయాయని, కేవలం బిజెపి లక్ష్యంగా పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నేతలకు మతిభ్రమించి పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఎంఐఎం ల కే స్నేహపూర్వక బంధాలు ఉన్నాయని , అందుకే పనిగట్టుకొని బిజెపి పై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతోనే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్ని వర్గాల అభివృద్ధి శ్రేయస్సు కోసం కృషి చేశారని, అందుకోసమే రెండవసారి కూడా భారీ మెజారిటీతో గెలుపొందారన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ నేతలు మత రాజకీయాలు చేయడం మానుకోవాలని, స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ముస్లిం సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేయవద్దని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

## అల్ఫోర్స్ టైనీటాట్స్లో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు చాలా అవసరమని, పాఠశాల పరిపాలనలో పాల్గొనవచ్చని తద్వారా చక్కటి పేరు సాధిస్తామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్లో వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలు కల్గి ఉండడమే కాకుండా వాటిని ఏ విధంగా నిర్వర్తించాలో కూడా తెలుసుకొని పాఠశాల విభాగాన్ని చక్కగా నడిచేటట్టు శ్రద్ధ వహించాలని చెప్పారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందిచడానికై మరియు బాధ్యతల గూర్చి అవగాహన కల్పించడానికై వివిధ విభాగాలకు ఎన్నికలు ప్రజాసౌమ్య పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.ఎన్నికలను నిర్విహించి అత్యధిక ఓట్లను పొందినవారిని కెప్టెన్స్, వైస్ కెప్టెన్గా ప్రకటి ంచడం జరుగుతుందని, వారిని పాఠశాలకు సమన్వయ పర్చడానికి ప్రమా ణస్వీకారోత్సవం చాలా అట్టహాసంగా నిర్వహించడమే కాకుండా వారు నిర్వర్తి ంచే విధుల గూర్చి తెలిపి చక్కగా అమలు పరుస్తామని మరియు స్నేహపూర్వకంగా ఉంటామని ప్రమాణం చేయించారు.ధృవ హౌస్ కెప్టెన్ పి. సాత్విక్ భరద్వాజ్,వైస్ కెప్టెన్ కె. సంప్రీత్ పటేల్,లక్ష్య హౌస్ కెప్టెన్ కె. విశ్వ క్ సేనా రెడ్డి,వైస్ కెప్టెన్ బి. అభినవ్, తేజాస్ హౌస్ కెప్టెన్ కె. వేదసంహిత,వైస్ కెప్టెన్ ఎ. సాయినివాస్,సరస్ హౌస్ సిహెచ్. అభిషేక్ కెప్టెన్, పి. శర్వాని వైస్ కెప్టెన్...ఎంపికైన వారందరి చేత ప్రమాణ స్వీకారం చేయించి పాఠశాల అభివృద్ధికై తోడ్పాటును అందిస్తామని ప్రతిజ్ఞ చేయిం చారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించినటువంటి ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాలు 15-20 వరకు నిర్వహించబడుతుంది. అందులో భాగంగా తిమ్మాపూర్ గ్రామం మహాత్మానగర్ అంబేత్కర్ కమ్యూనిటీ హాల్ లో %బాామీాజ% కమిటి మీటింగ్ , %ఎూ% మీటింగ్ లో %బాామీాజ% కమిటి మీటింగ్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు, పిల్లలతో ర్యాలీ చేయడం జరిగింది. అంగన్వాడీలలో 2 1/2 ఇయర్స్ పిల్లలని ఆహ్వానించడం జరిగింది పిల్లలని అంగన్వాడీలో తప్పకుండా చేర్పించాలని అంగన్వాడీలో ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య %ూ=జు% ప్రైమరీ కరికులం నేర్పిస్తారని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏ సి డి పి ఓ అరవింద అధ్యక్షత వహించగా.. కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీలత, %ఎూా%లు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు కవిత,పద్మ,అంబిక, తల్లులు, కిషోర్ బాలికలు, పిల్లలు పాల్గొనడం జరిగింది.



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని వాగొడ్డ రామన్న పల్లి గ్రామములో వైద్యాధికారి డాక్టర్ తులసిదాస్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేషన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్య, మలేరియా, ఫైలేరియా, మెదడువాపు మొదలగు వ్యాధులు దోమల ద్వారా వ్యాపిస్తాయని కావున దోమలు పుట్ట కుండా, దోమలు కుట్టకుండా చూసుకోవాలని గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. వ్యక్తి గత పరిశుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. మురికి నీటీ నిల్వలు లేకుండా, చెత్త చేదరాలు లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి రోజు కాచి, చల్లార్చిన మంచి నీరు తాగాలన్నారు. మురికి నీటి కాలవ్య లలో కిరోసిన్, పాడైన ఇంజిన్ ఆయిల్ పోయాలన్నారు. పనికి రాణి బావులలో ఆయిల్ బాల్స్ వేయాలి అని తెలిపినారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే పాటించాలని గ్రామస్తులకు సూచించారు. ఫీవర్, దగ్గు, జలుబు వంటి లక్షనా లు ఉంటే ఇల్లందకుంట హాస్పిటల్ కి వచ్చి టెస్ట్ చేయంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామములో డ్రై డే కార్యక్రమం ను నిర్వహించి,ఇంటీకి తిరిగి కావులు, టైర్లు, కొబ్బరి బొండాలు మొదలగు వాటి లో వున్నా లార్వా లను పారాబోశారు. కలుషిత నీటి ద్వారా వచ్చే డైయేరియా, వాంతులు వీరేచనాలు, జాండిస్, గాలి ద్వారా వచ్చే టి బి వ్యాధుల గురించి వాటి లక్ష నాలు మరియు తీసుకోవలసిన జాగ్రత్త లను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ ఎడ్యుకేటర్ ఎ మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి క్రిష్ణా, ఏఎన్ఎం అరుణ, ఎలంద్ర ఆశా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థినికి తెలంగాణ రాష్ట్ర కరాటే చాంపియన్షిప్లో బంగారు పతకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరాటే క్రీడ ద్వారా ఆత్మరక్షణ పొందవచ్చని మరియు ప్రపంచంలో ప్రత్యేకమైన స్థానం ఉన్నదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్కు చెందిన విద్యార్థి తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గార్డెన్స్లో నిర్వహించినటువంటి రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పాఠశాలకు చెందినటువంటి పి. శ్రేయన్నారయణ్, 5వ తరగతి, అండర్-9 విభాగంలో కరాటేలోని కుమేటే విభాగంలో బంగారు వతకం మరియు కటా విభాగంలో రజత పతకం గెలుపొందడమే కాకుండా త్వరలో హరియణాలో నిర్వహించబోయే జాతీయస్థాయి పోటీలకు సైతం ఎంపికవ్వడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేస్తు విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని అకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ కు కేంబ్రిడ్జ్ ఐజిసిఎస్ఈ ఆమోదిత గుర్తింపు

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక భగత్ నగర్ లో 10 సంవత్సరాలుగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యా సేవలందిస్తున్న అద్విత ఇంటర్నేషనల్ స్కూలుకు కేం బ్రిడ్జ్ ఐజిసిఎస్ఇ ఆమోదిత అఫ్లియేషన్ లభించింది.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని అద్విత ఇంటర్నేషనల్ పాఠశాల చైర్మన్ సౌగాని కొమురయ్య మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి సంబంధిత అధికారులు పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యా కల్పన, విద్యార్థుల ప్రగతి, విద్యార్థులు, తల్లిదండ్రులతో ఇంటర్వ్యూలు వివిధ పద్ధతుల్లో అసెస్ చేసి పాఠశాలకు గుర్తింపును అందించారని, ప్రస్తుత సమాజంలో విద్య అనేది ఒక ప్రాంతం,రాష్ట్రం , దేశాంతరాలను దాటి ప్రపంచ స్థాయి ప్రమాణాలను అందుకున్నదని సీబీఎస్ఇ, ఐసిఎస్ఇ లతో పాటు వివిధ దేశాల విద్యార్థులతో పోటీపడేలా ఐజిసిఎస్ఇ కరికులం తోడ్పడుతుందన్నారు. ఈ కరికులంలో విద్యార్థులు ఐదు ప్రధాన సబ్జెక్టులతో పాటు,అదనంగా హ్యుమానిటీస్, క్రిటికల్ థింకింగ్, ఇన్ఫర్మేషన్ అనాలసిస్ , ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్ లాంటి సబ్జెక్టులను విద్యార్థులు ఎన్నుకోవాల్సి ఉంటుందని, ప్రధాన సబ్జెక్టులతో పాటు వీటిలో సాధించిన ప్రగతిని (ఎ నుండి ఇ) గ్రేడ్లుగా మూల్యాంకనం చేస్తారని, ఈ విధానంలో విద్యార్థులు యాక్టివిటీ బేస్డ్ లర్నింగ్, విద్యార్థి కేంద్రీకృత విధానం, ఒత్తిడి లేని విద్య ఉంటుందని,ఇది విద్యార్థుల సమగ్ర సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడి, బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి ఈ విద్యా విధానం అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలలో ప్రమాణాలతో ఉంటుందని తెలిపారు. ఇక్కడ పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఇంటర్, ఆపై విద్యను విదేశాలలో సులభంగా ప్రవేశాలు పొందడానికి అవకాశం ఉందని,జిల్లాలోనే ప్రప్రథమంగా అద్విత ఇంటర్నేషనల్ పాఠశాలకు అంతర్జాతీయ స్థాయి కేంబ్రిడ్జ్ ఐజిసిఎస్ఈ గుర్తింపు దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ తో పాటు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సౌగాని అనుదీప్ పాల్గొన్నారు.

## మొదట కార్మికుల జీతాలే చెల్లించాలి

**సూర్య జమ్మికుంట**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రామ పంచాయతీల కోసం విడుదల చేసిన నిధులను మొదట కార్మికుల వేతనాలకే కేటాయించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల ముఖ్య నాయకులతో సమావేశం జమ్మికుంట సిఐటియు కార్యాలయం నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాండ్ ద్వారా బడ్జెట్ 150 కోట్ల 57 లక్షల 59,500 /?విడుదల చేసిందో, నిధులను కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని , ఇందులో కరీంనగర్ జిల్లాలోని వివిధ గ్రామపంచాయతీలలో 812 మంది కార్మికుల వేతనాల రూపాయలు, 4 నాలుగు కోట్ల 62 లక్షల 84 వేలను, జిల్లా వ్యాప్తంగా పెండింగ్ ఉన్న కార్మికుల జీతాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు తదుపరి మిగతా నిధులను ఇతరత్రా వాటికి వినియోగించుకోవాలని, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా కలెక్టర్ నిధులు పక్కదోవ పట్టకుండా పర్యవేక్షణలో ఖర్చు చేయాలని, కోరారు.గత రెండు నెలలుగా సిఐటియు ఆధ్వర్యంలో పెండింగు జీతాలపై కార్మికుల పోరాట ఫలితంగా, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నిధులు విడుదల చేయడం పట్ల యూనియన్ నుండి హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

అలాగే కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కారం చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దుచేసి, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రమాద బీమా సౌకర్యం అయిదు లక్షలు కల్పించాలని, పిఎఫ్ ఎస్ఐ సదుపాయం కల్పించి ఉద్యోగ భద్రత పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మండల కార్యదర్శి ఎ, రవీందర్రావు, ఉపాధ్యక్షులు ఆసాల సారయ్య, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాపు ఐక్యవేదిక జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా హేమలత నియామకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆల్ ఇండియా భారతీయ కాపు ఐక్యవేదిక జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మెతుకు హేమలత పటేల్ నియమితులైనారు.. కరీంనగర్కు చెందిన సమాజ సేవిక,హేమలత ఫౌండేషన్ అధ్యక్షురాలు, న్యాయవాది మెతుకు హేమలత పటేల్ను ఆల్ ఇండియా భారతీయ కాపు ఐక్యవేదిక జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తూ జాతీయ చైర్మెన్ టీ వేణుగోపాల్ నాయుడు, ప్రెసిండెంట్ కొండ దేవయ్య పటేల్లు ఉత్తర్వులు జారీ చేసారు. తన నియమానికి సహకరించిన కాపు ఐక్యవేదిక నాయకులకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



సూర్య

www.suryaa.com

జగిత్యాల

బుధవారం 17 జూలై 2024




# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి పాటుపడుతా

## -రైతు రుణమాఫీ పైన హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య, రాయికల్**



రాజకీయాలకు అతీతంగా తనను నమ్ముకున్న ప్రజల కోసం,ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూనే ఉంటానని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఆనాడు యూపీఏ ప్రభుత్వం,కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏక కాలంలో 1 లక్ష రూపాయల రుణమాఫీ జరిగిందనీ,మళ్ళీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ హయాంలో 2 లక్షల రూపాయలు ఏక కాలంలో రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని పేర్కొన్నప్పటికి,అది విడతల వారిగ వచ్చేసరికి కేవలం వడ్డీ మాఫీ అమలు కార్యక్రమంగా మిగిలి పోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ప్రభుత్వం పై కొంత ఆర్థిక భారంగా భావించినప్పటికీ,రైతు సంక్షేమం ప్రధానం కాబట్టి రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా ఏ విధం అయిన ఆంక్షలు లేకుండా కుటుంబం ఒక యూనిట్ గా ఆగస్టు15 లోపు 2 లక్షల రూపాయలు పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రతిపక్షాలు ప్రజలను మభ్య పెట్టె విదంగా ప్రయత్నాలు చేస్తున్నాయనీ,రేషన్ కార్డు అనేది కుటుంబం యూనిట్ ను గుర్తింపు చేయడానికి మాత్రమేనని,దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా వివరణ ఇచ్చారు అని అన్నారు.రేషన్ కార్డ్ కుటుంబ యూనిట్ గుర్తింపు చేయడానికి తప్ప,రుణమాఫీ అమలు చేయడానికి ఏ విధంగా అభ్యంతరం కాదు అనీ,రేషన్ కార్డు లేనివారు కూడా 2 లక్షల రుణమాఫీ పొందే అవకాశం ఉందన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో ఏక మొత్తంలో 2 లక్షల రుణమాఫీ చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుంటే,బిజెపి నాయకులు విమర్శించడం హాస్యాస్పదమని,బీజేపీ పాలిత రాష్ట్రలలో దేశంలో ఎక్కడ కూడా రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేసిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. పంటల బీమా పథకం వాస్తవంగా దేశంలో రైతు 50 శాతం ప్రీమిలియం చెల్లింప చేసే విదంగా అమలు అవుతుంద నీ, దీనిలో 25 % కేంద్ర ప్రభుత్వం 25% రాష్ట్ర ప్రభుత్వం 50 % రైతులు అమలు అవుతుందనీ, కానీ మన రాష్ట్రంలో 25% కేంద్ర ప్రభుత్వం,రాష్ట్రం ప్రభుత్వం చెల్లింప చేసే 25% తో పాటు రైతులు చెల్లింప చేసే 50% కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లింప చేసే విదంగా, రైతు పైన ఎలాంటి ఆర్థిక భారం లేకుండా కేవలం తెలంగాణ రాష్ట్రం లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్నదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న రుణమాఫీ,రైతు భరోసా,పంటల బీమా పథకం వంటివి దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో అమలు చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం రైతు భరోసా కింద 6000 మాత్రమే ఇస్తున్నదని మిగతా పథకాలు అమలు చేయడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ఆరు మాసాలలో జగిత్యాల నియోజకవర్గం లోని ప్రజలకు మంచినీటి సరఫరాలో భాగంగా ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తుల కోసం 14కోట్ల నిధులు మంజూరి చేయించామని, రాయికల్ మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పూర్తి చేయడం జరిగింది అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాల అభివృద్ధి కోసం రాజకీయాల కతీతంగా అభివృద్ధికి సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు రవీందర్రావు,మహేందర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,పట్టణ అధ్యక్షులు రమేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్ రెడ్డి, మండల నాయకులు బాపురావు నర్సయ్య,దివాకర్ రెడ్డి, సింగని రమేష్,మోబిన్, షాకీర్,సాగర్,భూమయ్య, చిట్టి, మల్లయ్య, రాజశేఖర్, సుధీర్,కిరణ్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య మేడిపల్లి**



వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏను గు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం రోజు నూతనంగా కార్యవర్గంలో పదవులను ఎన్నుకొన్నారు.ప్రధాన కార్యదర్శి గా చేపూరీ నాగరాజు,కార్యదర్శి గా పుప్పాల శ్రీధర్,అధికార ప్రతినిధి గా చొప్పరి యెర్రయ్య లను నూతనంగా ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మార్గం నర్సారెడ్డి,బీ సీ సెల్ ప్రెసిడెంట్ మాదం వినోద్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మ్యదరి లాజర్,యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి,నాయకులు లచ్చ నాయక్,జిల్లా రమేష్,సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,కుంట నారాయణ,మామిడి తిరుపతి రెడ్డి,దేశెట్టి గంగాధర్,సురేందర్ రెడ్డి,యూత్ నాయకులు మ్యాకల రాజు లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కృష్ణారావు

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలోని శ్రీ సత్యసాయి సేవా సమితి ట్రస్ట్ ఆలయ సమీపంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన అభివృద్ధి పనులను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు చేస్తున్న సామాజిక సేవను కొనియాడారు. సత్యసాయి సేవా సమితి సభ్యులు నిధుల మంజూరు కు కృషి చేసిన జువ్వాడి కృష్ణారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,సంగ లింగం,ఎంబేరి నాగ భూషణం,ఆడెపు మధు,మచ్చ కవిత,ఎంబేరి సత్యనారాయణ,రియాజ్, ఓలెపు రాజేష్, శ్రీ సత్య సాయి సేవ సమితి ట్రస్ట్ వ్యవస్థాపకులు వేముల మాణిక్యం, ట్రస్టీలు చింత రూపలత, అశోక్, ముల్క రాజేశం, గుండేటి నందకిషోర్, ఉమాపతి, ప్రభాకర్, సుభాష్, వేముల లక్ష్మీబాయి, చింత అశోక్ ఉన్నారు.

### కుట్టు మిషన్ శిక్షణ పొందుతున్న

## మహిళలకు మహిళా సాధికారతపై అవగాహన

**సూర్య జగిత్యాల**



మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్ర బృందం జగిత్యాల కలెక్టరేట్లో డి ఆర్డిఏ ద్వారా సంయుక్తంగా నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమంలో ఉన్న మహిళలకు మంగళవారం మహిళా సాధికారత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భేటీ బచావో బేటి పడావో పథకం గురించి, ఆడపిల్ల చదువు ప్రాముఖ్యత గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి వివరించారు. మొబైల్, సోషల్ మీడియా దుష్ప్రభావం గురించి, బాల్యవివాహాల నిషేధ చట్టం, మహిళ రక్షణ చట్టాల గురించి తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్స్ 100,112,181,14567,1098సఖి సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ ,సీనియర్ సిటిజన్స్ రక్షణ చట్టం గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రైనర్ అపర్ణ, సాధికారత కేంద్ర డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ అశ్విని, అకౌంటెంట్ నరేశ్, శైలజ పాల్గొన్నారు.

## గోల్డెన్ మంది హౌస్‌లో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు

**సూర్య మెట్‌పల్లి**



కల్తీ, అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేస్తే హొటళ్ళు, రెస్టారెంట్లను సీజ్ చేసి యజమానులపై కేసులు నమోదు చేస్తామని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అనుష హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని గోల్డెన్ మంది హౌస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఫుడ్ కలర్స్ ను కలిపిన మాంసం ఉత్పత్తులను, బిర్యానీలను, నిల్వ ఉంచిన మాంసాన్ని గుర్తించి చెత్తబుట్టలో వేశారు. ఫుడ్ కలర్స్ ని పారబోశారు. గోల్డెన్ మంది హౌస్ లో శుభ్రత పాటించడం లేదని, చికెన్, మటన్, చేపల మాంసాన్ని చెత్త ఉన్న ప్రదేశంలో నిల్వ ఉంచారని మంది బిర్యాని తయారు చేసేందుకు అధికంగా ఫుడ్ కలర్స్ వినియోగిస్తున్నట్లు గుర్తించి. గోల్డెన్ మంది హౌస్ లైసెన్స్ ను రద్దు చేసినట్లు ఫుడ్ ఇన్స్పెక్టర్ అనుష తెలిపారు.

## ధర్మపురిని ఒక సరస్వతి నిలయంగా తీర్చిదిద్దుతాం

- పాఠశాలల పక్కా భవనాల నిర్మాణానికి కృషి చేస్తా
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- మైనార్టీ స్కూల్ ను తనిఖీ చేసిన ప్రభుత్వ విప్

**సూర్య ధర్మపురి**



మండల కేంద్రంలోని మైనార్టీ స్కూల్ ను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళ వారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ లో విద్య బోధన, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం, టాయిలెట్స్ వంటి తదితర అంశాలను స్కూల్ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో పక్కా భవనాలు లేని స్కూల్స్ కి పక్కా భవనాల నిర్మాణానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించిన కొప్పుల ఈశ్వర్ పక్కా భవనాల నిర్మాణానికి కృషి చేయలేదన్నారు. ధర్మపురిని ఒక సరస్వతి నిలయంగా తీర్చిదిద్దుతామని, నియోజక వర్గంలో విద్య పరంగా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. స్వయంగ తానే పాఠశాలను తనిఖీ చేస్తానని, విద్య, వైద్యానికి సంబంధించిన విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగానికి పెద్ద పీట వేయడం జరిగిందనీ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగానబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, వొజ్జల లక్ష్మణ్, నాయకులు, పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**సూర్య-కోరుట్ల**

మేడివిజన్ కంటి ఆస్పత్రి హైదరాబాద్ వారిచే ఈనెల 18 గురువారం కోరుట్ల పట్టణంలో నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు రేగుల భూమానందం కోరారు. బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల కుటుంబ సభ్యులతో పాటు ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు. ఈ శిబిరంలో కంటి చూపు పరీక్ష, కంటి నరాల పరీక్ష , విజన్ పరీక్షలు , కంటి అద్దాల పరీక్షలు, పిల్లలకు ప్రత్యేక కంటి పరీక్ష, లతోపాటు పలు పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల అనంతరం అవసరం ఉన్నవారికి వారి ఆసుపత్రిలో ఉచిత శాస్త్ర చికిత్స చేసి వారి వాహనంలోనే తీసుకురానున్నారు. ఈ వైద్య శిబిరం కోరుట్ల పట్టణంలోని టీచర్ క్లబ్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. ఈ సమావేశంలో సంకె పల్లి ప్రకాష్, రుద్ర సుధాకర్, ఉయ్యాల నరసయ్య, వనతడుపుల మురళి, సుచరిత ఉన్నారు.

## ప్రజా దర్బార్ ద్వారా సమస్యలు పరిష్కరించుకోండి

**-మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో ప్రతి మంగళవారం నిర్వహించే ప్రజా దర్బార్ ద్వారా పట్టణ పరిధిలోని సమస్యలు పరిష్కరించుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని కొన్ని వార్డులలో స్థానికంగా డ్రైనేజీ, సి సి రోడ్ వంటి ప్రధాన సమస్యలకు కౌన్సిల్ తీర్మాణాన్ని తీసుకొని తదుపరి టెండర్ ప్రక్రియ ద్వారా పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. సానిటేషన్ కు సంబంధించిన సమస్యలు ఉంటే నేరుగా ఆఫీసులో వచ్చి కంప్లైంట్ చేయగలరని కోరారు. పట్టణ ప్రజలకు ఏ సమస్య ఉన్నా వచ్చి ప్రతి మంగళవారం ఉదయం 10:30 నుండి 12 గంటల వరకు ఫిర్యాదు ఇవ్వవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్ని శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ కు సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులైన అబ్దుల్ హాఫీజ్ ను పట్టణానికి చెందిన మార్కాజీ ఇంతే జామి కమిటీ మిల్లతే ఏ ఇస్లామీయ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫారుక్, నయూం,సాజిత్, పాల్గొన్నారు.



సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

బుధవారం 17 జూలై 2024 5


# ఆంక్షల రుణ మాఫీ మాకొద్దు..?

## -ఆర్థిక భారం తగ్గించుకోవడానికే ప్రభుత్వం కఠిన నిబంధనలు

## -ఎన్నికలప్పుడు ఆశ పెట్టిన రుణమాఫీ వర్తింపజేయాలి

## -లేనియెడల ఆమరణ దీక్ష కు సైతం సిద్ధం

## -కమాన్‌పూర్ విలేకరుల సమావేశంలో బీ. ఆర్. ఎస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఎన్నికలకు ముందు రైతులందరికి రూ, 2 లక్షల రుణమాఫీ చేస్తామంటూ ఆశ పెట్టిన కాంగ్రెస్ పార్టీ తీరా అధికారంలోకి వచ్చాక కొందరికే పరిమితం చేసేలా వ్యవహరించడం రైతులను మోసం చేయడమేనని కమాన్ పూర్ మండల బీ. ఆర్. ఎస్ యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్ ఆరోపించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఆంక్షలు పెట్టబొమని చెప్పి.. ఇప్పుడేమో మాట మార్చి మడమ తిప్పిందని ఆరోపించారు.ఇందుకు ప్రభుత్వం రుణ మాఫీకి సంబంధించిన మార్గదర్శకాలే ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. రుణమాఫీకి కుటుంబాన్ని గుర్తించడానికి రేషన్ కార్డు లింకు చేయడం, పి. ఎం కిసాన్ నిబంధనలు అమలు చేస్తామని పేర్కొనడంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద్వ వైఖరి వెల్లడవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఒక మాట.. నేడు అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడటం వల్ల రైతుల్లో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తమవుతోందన్నారు. ఈ నిబంధనల వల్ల రుణ మాఫీ అర్హుల సంఖ్య నూటికి 80 శాతం తగ్గుతుందని, దీంతో ప్రభుత్వం ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడం కోసమే ఈ కఠిన నిబంధనలు అమల్లోకి తీసుకవాచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై, ఇచ్చిన హామీల అమలులో పెడుతున్న కొర్రీల పై త్వరలో బీ. ఆర్. ఎస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తుందన్నారు. ఎన్నికల వేల రుణ మాఫీ పై హామిని యధాతదంగా అమలు చేయాలేని యెడల కొర్రీలు పెట్టి అమలు చేస్తే బీ. ఆర్. ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన “ఆమరణ నిరవధిక “ దీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిద్దిపల్లె మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, ఏఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మి మల్లు, జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, బీఆర్ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, తోట రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.

## రైతులు పత్తిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

### -మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూ కేంద్రంలో పత్తి సాగు చేస్తున్న రైతు పంటలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ మంగళవారం క్షేత్ర స్థాయి సందర్శన చేసి, సస్యరక్షణ చర్యలపై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, పొడి వాతావరణం వల్ల పత్తిలో రసం పీల్చు పురుగుల ఉధృతి అధికమవుతుందని తెలిపారు. ఈ లక్షణాలు గమనించిన రైతులు నీటి సౌకర్యం ఉన్న భూమిలో తడి పెట్టుకుని ఎకరాకు 40 గ్రాముల ఎపిటమిప్రిడ్‌ను పిచికారీ చేయాలని సూచించారు. నెల వయసున్న పత్తి పంటకు ఎరువులు వేయని రైతులు ఎకరాకు 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్‌ను వేసుకోవాలన్నారు. తొలి దశలో ఆశించే పురుగులను అదుపు చేసేందుకు కాండం మీద పూత పద్ధతిని పాటించాలన్నారు. మూడు పర్యాయాలు 30, 45 రోజుల్లో మోనోక్రోటోఫాస్ 1:4(ఒక భాగం మందు, 4 భాగాలు నీళ్లు) నిష్పత్తిలో వాడాలని చెప్పారు. తిరిగి 60 రోజుల వయసులో ఇమిడాక్లోప్రిడ్ 1:20 నిష్పత్తిలో (ఒక పాళ్లు మందు, 20 పాళ్లు నీరు) వాడాలని సూచించారు.

## విధులకు సకాలంలో హాజరు కావాలి

### - కమిషనర్ ఆకుల వెంకటేష్

**సూర్య-పెద్దపల్లి టౌన్**



వర్షాకాలం లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సిబ్బంది విధులకు సకాలం లో హాజరు కావాలని కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది ప్రతిరోజు విధులకు సక్రమంగా హాజరుకావాలని అలాగే విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్క సిబ్బంది తమకు అందించిన బూట్లు,చేతి గ్లౌజులు తప్పకుండా వాడాలని అన్నారు. రాత్రి వరకు కురిసిన వర్షానికి వెంటనే అప్రమత్తమై సహకచర్యల్లో పాల్గొన్న సానిటరి ఇన్స్పెక్టర్లకు,జవాన్లకు శానిటేషన్ సిబ్బందికి ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు.

## ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన బిజెపి గ్రామ శాఖ

**సూర్య ఓదెల**

మండలంలోని శానగొండ బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రామారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ శానాగొండ చెరువు మత్తడి మరమ్మతులకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఓదెల తహసిల్దార్ కు, ఎంపీడీవో కు భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ద్వారా వినతి పత్రాలు ఇచ్చారు. దీనికి స్పందించిన విజయ రామారావు అధికారుల ను మరమ్మత్తులకు ఆదేశించారు. గత సంవత్సరం దుండగులు గిట్టు డిటోనేటర్ల తో పేల్చివేశారు. దాని రిపేరు ఖర్చులు ఎమ్మెల్యే విజ్జన్న 1,10,000తో నిధులతో మరమ్మత్తులు చేయించారు. దీని కి గాను భారతీయ జనతా పార్టీ శానాగొండ గ్రామ శాఖ ఎమ్మెల్యేకు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

## గ్రామాల్లో ఘనంగా పీరీల మట్కీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి,కమాన్ పూర్ మండలం లో మంగళవారం పీరీల మటికీలు ఘనంగా నిర్వహించుకున్నారు. మొహరం నెల సందర్భంగా తొమ్మిదవ రోజు పీరీల వద్ద మట్కీలు తీయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా తమ ఇండ్లలో బెల్లం పానకం చేసి కొత్త చిన్న కుండ తీసుకుని కుండకు గంధం పూటలు పోసి గణపత్రి ఆకు తో అలంకరించి దాంట్లో బెల్లం పానకం పోసి కుటుంబ సభ్యులు డప్పు చప్పులతో మసీదుకు తీసుకెళ్లి వీరిలకు సమర్పిస్తారు. ఆ పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేసి వస్తారు. అలాగే ఈ మటికీలు రత్నపూర్,బేగంపేట, నాగపల్లి, జూలపల్లి గుండారం, రొంపికుంట పెంచికలపేట, కమాన్ తదితర గ్రామాల్లో నిర్వహించుకున్నారు. రత్నాపూర్ లో మాజీ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు పీరిల వద్ద పూజలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కెక్కర్ల రాములు, ధర్మల సంజీవ్ కుమార్, లింగాల వినోద్, ధర్మల వీరయ్య, ఉడుత మల్లయ్య కండే గట్టయ్య, బండి సాయికుమార్, సాగర్ల శ్రీకాంత్, కెక్కర్ల శివకుమార్, కెక్కర్ల నగేష్, కెక్కర్ల సమ్మయ్య, ఎండి ఫజల్, ఎండి రహీం,బెజ్జాల సుందర్, ఉడుత అనిల్, కండె సుమంత్, మన్నల రాజు, ముడుసు దీపక్, బెజ్జల ప్రకాష్, రేగల్ల కుమార్, ఉడుత అలిబాబు, కోడారి కుమార్, బేజ్జల రాజేందర్, మన్నాల వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రీ స్కూల్ విద్యతో సంపూర్ణ అభివృద్ధి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అమ్మ బాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడీ కేంద్రం లో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండున్నర సంవత్సరంలో నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలని అంగన్వాడి కేంద్రా నికి పంపించాలని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ సావిత్రి తల్లులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా సూపర్వైజర్ సావిత్రి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల నుండి 5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడిలో చేర్పించాలని, ఆటపాటలతో కూడిన విద్యఉంటుందని, ప్రీస్కూల్ విద్యతో బిడ్డ సంపూర్ణ అభి వృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 15 నుంచి 20వ తే దీ వరకు ఉంటుందన్నారు. మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఈ కార్యక్ర మం నిర్వహించబడుతుందని, విధిగా తప్పనిసరి ప్రతి అంగన్వాడి కేంద్రం లో టీచర్లు ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్ర మాలు చేపట్టాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి పిల్లల సంఖ్యను పెంచేలా తల్లిదండ్రులు సహకరించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్ శ్రీకాంత్, అంగన్వాడి టీచర్లు హజీరా, సునీత, రజిత, స్వరూప, సుమలత ఆశావర్కర్ భాగ్యలక్ష్మి, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం సందర్శన

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి జిల్లా గ్రంథాలయాన్ని మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వసతులు లేక రీడర్లు ఇబ్బంది పడుతు న్నారని, అలాగే గ్రంథాలయంలో సరిపడా పుస్తకాలు లేవన్నారు. భవనం శిథిలవస్తా ఉన్న నేపథ్యంలో కొత్త భవనానికి మార్చాలని అన్నారు . గత ప్రభుత్వ హయాంలో లీడర్లకు భోజన సౌకర్యంతో పాటు చల్లని ఆహ్లాద వాతావరణాన్ని కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ బి ఆర్ ఎస్ నాయకులు లవన్ కుమార్ , ప్రేమ్ కుమార్, అజార్, ముత్యం లక్ష్మణ్ గౌడ్ లతోపాటు ఉద్యోగ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువకులు ఉన్నారు.

## 21న శిక్షణ తరగతులు...

**సూర్య-పెద్దపల్లి**




ఈనెల 21 న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్య అతిథులుగాపెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రేణికుంట్ల ప్రవీణ్, హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అనగారిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, రాజకీయంగా ఎదిగించాలన్న సదుద్దేశంతో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు గొట్ట లింగయ్య, ఇండిపెల్లి రవీందర్ కుమార్, మేకల సురేష్, కట్కూరి సందీప్, బోసెల్లి నారాయణ, దాసరి రామస్వామి, సుద్దాల సురేష్, పెరిక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### ఓసీపీ-2 ఆపరేటర్ ఆంజనేయులు

## మరణానికి యాజమాన్యమే బాధ్యత వహించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-2 ప్రాజెక్ట్ లో పనిచేసే ఆపరేటర్ ఆంజనేయులు మరణానికి యాజమాన్యమే బాధ్యత వహించాలని టిబిజికెఎస్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య డిమాండ్ చేశారు. సోమవారం రోజున అనారోగ్య కారణాల తోటి నాన్ ఆపరేషన్ సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులు ఏడు నెలల సర్వీస్ మాత్రమే మిగిలి ఉన్న అతనిని నాన్ ఆపరేషన్ సెక్షన్స్ నుండి తీసి ఆపరేషన్ సైడ్ మూడు షిఫ్టులలో డ్యూటీ చేయమని పంపించడం వల్ల అతను అనారోగ్య రీత్యా రాత్రి బదిలీలో డ్యూటీ చేయలేనని, ఆందోళనకు లోనై హృద్రోగానికి గురై చనిపోవడం జరిగిందన్నారు. ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని కార్మికుల హక్కులనూ కాపాడాల్సిన గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యానికి అడుగులకు మడుగులొత్తే విధానం ఇప్పటికైనా మానుకోవాలని అన్నారు. ఆంజనేయులు మరణానికి గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాలు కూడా బాధ్యత వహించాలి ఇప్పటికైనా నాన్ ఆపరేషన్ సెక్షన్ నుండి తీసివేసిన ఆపరేటర్ల ఎవరైతే అనారోగ్యం తోటి ఆయా సెక్షన్ లో పని చేసిన వారిని తిరిగి అదే సెక్షన్ లో విధులు నిర్వర్తించే విధంగా యూనియన్లు మరియు యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి, నాయకులు రమేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రావు, కేశవరావు, తదితరులు డిమాండ్ చేశారు.

# రుణమాఫీ జీవోను సవరించాలి కొర్రీలు పెట్టడం సరికాదు

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**సూర్య కరీంనగర్ టౌన్**



రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.567 తేది. 15%-7-%2024 ప్రకారం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో గల అంశాలను సవరించి 2లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ధి కలిగేటట్లు మార్గదర్శకాలను సవరించాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ముకుంద లాల్ మిశ్రా భవన్లో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు కొర్రీలు పెట్టడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదనిపిస్తుంది అన్నారు. కొత్త మార్గదర్శకాలు రుణమాఫీ లక్ష్యానికి గండి కొట్టినట్లే అన్నారు. ఇటీవల రాష్ట్రముఖ్యమంత్రి రేషన్ కార్డు ప్రామాణికం కాదని చెప్పారని, అంతలోనే ఏమైందన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా రేషన్ కార్డును ప్రామాణికం చేయడం సమంజసం కాదన్నారు. ఈ జీవో రైతుల నోట్లో మట్టి కొట్టినట్లు అవుతుందన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం రేషన్‌కార్డు ఆధారితంగా ఉన్నవారందరినీ ఒకేకుటుంబంగా పరిగణించి, కుటుంబంలో ఒక వ్యక్తికే రుణమాఫీ వర్తింపజేయడం వలన కుటుంబంతో విడిపడినవారికి రుణమాఫీ వర్తించదన్నారు. ఆదార్‌కార్డు, పాస్‌బుక్ డేటా, పిడిఎస్(రేషన్‌కార్డు డేటా) ఒకటిగా ఉన్న వారికే వర్తింప చేసేలా జీవో విడుదల చేయడం దుర్మార్గమన్నారు. ఆదార్‌కార్డు లేని వారు, పాస్‌బుక్, రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయని, పాసు పుస్తకాల కొరకు ధరణిలో లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వ ప్రజాపాలన సర్వేలో తేలిందన్నారు. అలాగే రేషన్‌కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా లక్షల సంఖ్యలో ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చేనాడు నుండి ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. వ్యవసాయం కొరకు రుణం తీసుకున్న సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ (స్వయం సహాయక బృందాలు) జాయింట్ లయబిలిటీ గ్రూప్, రైతు మిత్ర గ్రూప్, కౌలుదారులకు ఇచ్చిన లోన్ ఎలిజబిలిటీ కార్డు ఉన్న వారికి రుణ మాఫీ వర్తించదని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. రీ%-%షెడ్యూల్డ్ చేసిన రుణాలకు కూడా రుణమాఫీ వర్తించదని నిబంధన చెబుతున్నదని,గతంలో కరువులు, వరదల వల్ల నష్టపోయిన రైతులకు బ్యాంకులు రుణాలు సంవత్సరాల వాయిదాలపై రీ%-%షెడ్యూల్ చేశారని గుర్తు చేశారు. వీరికి రుణమాఫీ వర్తించదడం సరికాదన్నారు. గత 10 సంవత్సరాలుగా బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం వల్ల అసలుకు మించి వడ్డీలు పెరిగాయని, చాలామంది రైతులు రెండు లక్షలకు పైగా బాకీలు ఉన్నప్పటికీ గతంలో ప్రకటించిన 2014,2018 రుణమాఫీ పథకాలు వారికి వర్తించలేదన్నారు. అట్టి వారికి రుణం రెండు లక్షలకు పైగా ఉందని, వారు అప్పు చెల్లించగలిగిన స్థితిలో లేరన్నారు. పిఎం కిసాన్ డేటాకు రుణమాఫీని జోడించడం వలన చాలా మంది రైతులు రుణమాఫీ అర్హత కోల్పోతారన్నారు. 12.12.2018 నుండి 9.12.2023వరకు ప్రకటించిన రుణమాఫీని వర్తింపజేయడానికి కొన్ని బ్యాంకులు జనవరి2024 నుండి రుణాలను కొత్త రుణాలుగా రీ%-%షెడ్యూల్ చేశాయని, గతం నుండి బ్యాంకులు "బుక్ అడ్జెస్ట్‌మెంట్" ద్వారా రైతులకు రుణాలు పెంచుకుంటూ వస్తున్నాయని అందువల్ల 9.12.2023 తర్వాత రీ%-%షెడ్యూల్ చేసిన రుణాలకు లేదా బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేసిన రుణాలకు రుణమాఫీని వర్తింపజేయాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. మార్గదర్శకాల పేరుతో రైతులను మోసం చేస్తే ఊరుకునేదిలేదన్నారు . రైతులకు ప్రయోజనాలకు అనుగుణంగా జీవోను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు సుంకరీ సంపత్, నాయకులు పున్నం రవి, జి శ్రీకాంత్ ,రాయి కంటి శ్రీనివాస్, గోరేమియా పాల్గొన్నారు.



## ముదిరాజులను బిసి-డి నుండి బిసి ఏ లోకి మార్చాలని తహసిల్దార్ కు వినతి పత్రం

**సూర్య సైదాపూర్**

ముదిరాజులను బిసి 'డి' నుండి బిసి 'ఏ' లోకి మార్చాలని కోరుతూ సైదాపూర్ తహసిల్దార్ కు మంగళవారం ముదిరాజులు వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గీకురు రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు రాయిశెట్టి చంద్రయ్య ముదిరాజ్,మహాసభ మండల అధ్యక్షులు రేగుల అశోక్ ల ఆధ్వర్యంలో ముదిరాజుల సమావేశం నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలని,చేపల వృత్తిలో ఎలాంటి షరతులు లేకుండా సభ్యత్వాలు ఇవ్వాలని కోరారు. 50సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క ముదిరాజ్ కు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చే ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలో సొసైటీలకు నగదు బదిలీ చేయాలి కోరారు. ముదిరాజుల ప్రాతినిధ్యం పెంచడానికి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులకు ప్రాధాన్యం కల్పించా లన్నారు. తెలంగాణ శాసనమండలిలో మూడు స్థానాలు, రాజ్యసభలో ఒక స్థానం కల్పించాలన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి 1000 కోట్ల నిధులు మంజూరు చేసి 75శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముదిరాజులు రాజకీయ,ఆర్థిక,సామాజిక సేవ రంగాల్లో రాణించినప్పుడే సొసైటీలో గుర్తింపు ఉంటుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్,జిల్లా ప్రధాన కార్యదర్శి గీకురు రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు రాయిశెట్టి చంద్రయ్య,మండల అధ్యక్షులు రేగుల అశోక్,మండల ప్రధాన కార్యదర్శి గుళ్ళు అశోక్,మండల పిఆర్ఓ గుళ్ల అజయ్,మండల యువత అధ్యక్షులు మద్ది పవన్, గ్రామ శాఖల అధ్య క్షులు అధ్యక్షులు నెల్లి రాములు,గంగాధర మల్లయ్య,అధ్యక్షులు కాశవేణి మొగిలి,జిల్లా కార్యదర్శి నెల్లి పోచయ్య,పిట్టల సారయ్య,గందే రమేష్,పోలవేణి బిక్షపతి,శ్రీనాథ్,గుళ్ళ సారయ్య,నెల్లి శంకర్,నెల్లి సదానందం,మెడవేణి నరేష్,నెల్లి శ్రీకాంత్,మద్ది రాజు,గుళ్ళ రాజు,గుళ్ళు శ్రీను,గుళ్ళ నరేష్,గుళ్ళ సదానందం,బొల్ల శ్రీను,అన్ని గ్రామాల ముదిరాజ్ యువకులు,కుల కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాధితులకు ప్రభుత్వం నుండి సహాయం అందించేందుకు కృషి

**- చిరు వ్యాపారులకు ప్రణవ్ బాబు భరోసా**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం నుండి సహాయం అందించేందుకు కృషి చేస్తానని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం ఆయన అగ్ని ప్రమాద బాధితులను కలుసుకొని అగ్ని ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. బాధితులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో జరిగినటువంటి అగ్నిప్రమాదం చాలా బాధాకరమని, నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని అన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. సుమారు 32 దుకాణాలకు సంబంధించి షాపులు పూర్తిగా దగ్ధం అయ్యాయని, స్థానిక అధికారులకు నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని, నివేదిక వచ్చిన తర్వాత నష్ట పరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారస్తులు ఎవరు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం వారిని అదుకుంటుందని భరోసా కలిగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కాజీపేట శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్, కొలిపాక శంకర్, ఎర్ర రమేష్, ఖాలీద్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, అలిమ్, జమదగ్ని, పుష్పలత, కన్నబోయిన శ్రీనివాస్, పంజాల సతీష్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, కొలిపాక రమేష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మున్సిపల్ రిటైర్డ్ ఉద్యోగి రొంటాల వైకుంఠం కుటుంబాన్ని మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. వైకుంఠం కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులైన సుధీర్, సురేష్, సుమన్ లతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు ముక్క రమేశ్, గందె శ్రీనివాస్, మొలుగు పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలు తొలగించాలి

**సూర్య,హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ కూడలిని అనుకొని పాపారావు బొంద స్థలం పరిసర ప్రాంతాల్లో ఉన్న మద్యం దుకాణాలను తొలగించాలని మున్సిపల్ కౌన్సిలర్ కేశిరెడ్డి లావణ్య ఎక్సైజ్ అధికారులను కోరారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ... పాపారావు బొంద స్థలాన్ని అనుకొని మద్యం దుకాణాలు ఉన్నాయని, అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు సాగుతున్నాయని అన్నారు. నివాస, వ్యాపార కూడలలో ఉన్న మద్యం దుకాణాల కారణంగా ప్రజలు నివాసితులు మహిళలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం దుకాణం వలన రాత్రిపూట ప్రశాంత వాతావరణం దెబ్బ తింటుందని, అలాగే అపరిశుభ్ర వాతావరణంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు. రోడ్లపైనే మద్యం తాగడం వల్ల పాదచారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని,పోలీసు, ఎక్సైజ్ అధికారులు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని ఇక్కడ ఉన్న మద్యం షాపు ను రద్దుచేసి వేరే చోటికి మార్చాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## సహృదయతను చాటుకున్న సబ్బని వెంకట్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు ప్రముఖ సామాజికవేత్త, జేన్ ప్యాక్ట్ వైస్ చైర్మన్ సబ్బని వెంకట్ ఆర్థిక సహాయం అందించడం ద్వారా తన సహృదయతను చాటుకున్నారు. సోమవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ ద్వారా 32 చిరు వ్యాపారుల దుకాణాల సముదాయం అగ్నికి ఆహుతి అయింది. ఈ సంఘటనతో చిరు వ్యాపారులు రోడ్డు పాలు కావడం, ఎంతోమంది కేవలం చిరు వ్యాపారం పైనే జీవనం కొనసాగిస్తుండడం చూసి తెలుసుకున్న సబ్బని వెంకట్ బాధితులను ఆదుకోవడం కోసం ఒక్కొక్క బాధితులకి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. వివిధ కారణాలతో నష్టపోయిన బాధితులను గాని ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన వారిని కానీ సహృదయత కలిగిన వారు ముందుకు రావడం మంచిదని సబ్బని వెంకట్ అన్నారు. ఎలాంటి పదవులు లేకపోయినా బాధితులకు ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చిన సబ్బని వెంకట్ ను పలువురు అభినందిస్తున్నారు.

## సకాలంలో వర్షాలు కురవాలని శివాలయంలో కుంభాభిషేకం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కుంభాభిషేకం నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురవాలని, పాడిపంటలు బాగా పండాలని, గ్రామంలోని మహిళలు ఇంటి వద్ద నుండి బిందెలతో నీరు తీసుకొని వచ్చి శివాలయంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజరి రాహుల్ అయ్యగారు, చైర్మన్ నార్ల శ్రీనివాస్, ధర్మకర్తలు సంఘం సత్యనారాయణ, పాకాల రాజిరెడ్డి, బోసు రాజమౌళి, బళ్ళు మల్లేశం, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన ప్రగతి విద్యార్థిని

**సూర్య,రాయికల్**



ఈనెల 15న వెలువడిన బాసర ట్రిపుల్ ఐటీ ఫలితాలలో రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి హైస్కూల్ విద్యార్థిని మారంపెల్లి వర్షిణి ప్రవేశ అర్హత సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ %ట% ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయ బృందం మారంపల్లి వర్షిణి ని అభినందించారు. రాయికల్ మండలం లోని ప్రైవేట్ పాఠశాల నుండి ఒకే ఒక్క విద్యార్థి ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.



# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 17 జూలై 2024



# కలిసి ఉంటేనే వస్త్ర పరిశ్రమ మనుగడ సాధ్యం

**సూర్య సిరిసిల్ల టౌన్**

రెండు రోజులకు సరిపడ ప్రభుత్వ వస్త్రాల ఆర్డర్ ను ఇచ్చి రెండు నెలల పనినీ పవర్లూమ్ కార్మికుల కు కల్పించామని చేనేత జౌళి శాఖ అధికారులు ప్రకటనలు ఇవ్వడం సరికాదనీ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ముశం రమేష్ అన్నారు.బి.వై. నగర్ లోని కామ్రేడ్..అమృత లాల్ శుక్లా కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయం లో ఆసాముల ముఖ్య నాయకుల సమావేశం గోనె పరశురాము లు అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ముశం రమేష్ మాట్లాడుతూ ఈనెల 19న సిరిసిల్ల నెహ్రూ నగర్ భవానీ ఫంక్షన్ హాల్ లో ఆసాముల జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ సమావేశంలో వస్త్ర పరిశ్రమల లో నెలకొన్న సమస్యల వలన గత ఏడు మాసాల నుండి ఆసాములకు,కార్మికులకు పని లేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని,10 మంది కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోవడం,పవర్ లూమ్స్ లను పగల గొట్టి తూకానికి అమ్మడం జరుగుతుందని అన్నారు.వస్త్ర పరిశ్రమలో రోజు రోజుకు పరిస్థితి తీవ్రం కావడంతో సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే కార్మికుల, ఆసాముల పరిస్థితి విషమంగా మారే ప్రమాదం ఉందన్నారు.ప్రభుత్వం ఇంత జరుగుతున్న దున్న పోతు మీద వాన పడ్డట్టు వ్యవరిస్తుందని, ప్రభుత్వం గోరంత పని కల్పించి కొండంత పని కల్పించామని ప్రచారం చేసుకుంటుందని అన్నారు.రెండు రోజుల పని 18 లక్షల మీటర్లు ఆర్డర్ ఇచ్చి రెండు,మూడు నెలలు ఉపాధి కల్పించామని పత్రికల ద్వారా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగాఉందన్నారు.అందరం కలిసి పోరాటం చేస్తేనే మన సమస్యలు పరిష్కారం అవుతాయని ఈనెల 19న జరిగే సమన్వయ కమిటీ సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ప్రకాష్ రావు కొండ సుభాష్,కోడం రమేష్,భూర శ్రీనివాస్, గోవిందు కనకయ్య,రాపెల్లి రఘుపతి,దూస అశోక్, గోసికె చంద్రకాంత్, సంతోష్, చంద్రమౌళి మామిడాల రాజేశం,రాజమౌళి,కనకరాజు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట అవగాహన ర్యాలీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి సెంటర్లోనే చేర్పించాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ వార్డు కౌన్సిలర్ జాగిరి శైలజ శ్రీకాంత్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో బాలల సంరక్షణ, పౌష్టికాహారంతో తికర్ణ శుద్ధితో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి పర్యవేక్షి స్తున్నారనీ అన్నారు.సకల సౌకర్యాలు కలిగిన అంగన్వాడి సెంటర్ లోనే మీ చిన్నారులను చేర్పించి ఉజ్వల భవిష్యత్తు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ లక్కిరెడ్డి రజిని,ఆశ వర్కర్ బి.వర్ష,అంగన్వాడి పిల్లలు,తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు వైద్య పరీక్షలు

**సూర్య రుద్రంగి**



రాష్ట్రీయ బాల్ స్వస్య కార్యక్రమంలో భాగంగా మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలకు వైద్యధికారులు ప్రభాకర్, అభినయలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలోనివిద్యార్థినిలకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించడం జరిగిందన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్య నియమాలు పాటిస్తూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి మంకు వనిత, ఎఎన్ఎంలు విజయ, దివ్య, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సభ్యులకు ఆత్మీయ సత్కారం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ లో మండల పరిషత్ సభ్యుల పదవీకాలం ఇటీవల ముగియడంతో బిఆర్ఎస్ పార్టీ కి సంబంధించిన ఎంపీపీ,ఎంపీటీసీ సభ్యులకు సిరిసిల్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి శాలువాలు, మెంటోలతో ఆత్మీయ సత్కారం చేశారు.ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీపీ పడిగల మానస రాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఎంపీటీసీగా,ఎంపీపీగా తంగళ్ళపల్లి గ్రామానికి, మండలానికి సేవ చేసేందుకు అవకాశం ఇచ్చిన ప్రజలకు,మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కేటీ రామారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ లు బండి దేవదాస్ గౌడ్,కోడూరి భాస్కర్ గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జి.రాజన్న,మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు,సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు వేణు గోపాల్ రావ్,మాజీ సర్పంచ్ అంకారపు అనిత రవీందర్,కందుకూరి రామ గౌడ్,సద్ద రోజ,మండల కురుమ సంఘం అధ్యక్షులు ఎగుర్ల కరుణాకర్,వివిధ కుల సంఘాల నాయకులు,వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**- రోడ్డుపై ధర్నా చేసిన 23 మందిపై కేసు నమోదు**

**- ముగ్గురు రిమాండ్ కి తరలింపు..- ఎస్సై రామ్మోహన్...**

**సూర్య గంభీరావుపేట**



శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని గంభీరావుపేట ఎస్సై రామ్మోహన్ హెచ్చరించారు.గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన తుడుం శ్రీనాథ్ అనే వ్యక్తి శనివారం రోజున క్రిమిసంహారక మందు తాగి మరణించగా, అందుకు తన ప్రేమికురాలు కారణమని 14 న ఆదివారం రోజున , లింగన్నపేట గ్రామం లో అర్ధరాత్రి సమయంలో రోడ్డుపై కూర్చొని పోలీసులు చెప్పిన వినకుండా రోడ్డుపై రాస్తారోకో చేసి ప్రయాణికులకు ఇబ్బందులు గురి చేశారు. ఆదివారం ఉదయం మృతుడు శ్రీనాథ్ మృతదేహాన్ని తన ఇంటి నుండి పోలీసులు చెప్పిన వినకుండా మృతదేహంను విధులకు ఆటంక పర్చి , పోలీసులను పక్కకు బలవంతగా నెట్టివేసి , గాంధీ విగ్రాహం దగ్గరకి తీసుకు వెళ్లారు. అక్కడ కూడా నడిరోడ్డు పై మృతదేహన్ని ఉంచి, పోలీసులు చెప్పిన వినకుండా ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించి పోలీస్ విధులకు ఆటంకము కలిగించి , ప్రజలకు ఇబ్బదులు గురిచేశారు.ఇట్టి సంఘటనలో మొత్తం 23 మందిపై కేసు నమోదు చేసి, కేసు విచారణ లో భాగంగా మంగళవారం రోజున లింగన్నపేట గ్రామానికి చెందిన 1) ఈసానిపల్లి శేఖర్ (రాజశేఖర్, )గంగి నరేష్ నరేందర్, కొత్తపల్లి ప్రవీణ్, ముగ్గురు వ్యక్తులను రిమాండ్ చేసి, కరీంనగర్ జైలుకు తరలించటం జరిగిందని,మిగితా వారిని కూడా త్వరలో అరెస్ట్ చేయటం జరుగుతుంది, కావున మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా చట్టం ను ఎవరు చేతులోకి తీసుకున్న, ప్రజలకు, ప్రజా శాంతి ఇబ్బందులు చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కల్గించిన చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఎస్ఐ రామ్మోహన్ పేర్కొన్నారు.

## హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



హాస్టల్ సమస్యలను పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హాస్టల్ లు పునఃప్రారంభమై దాదాపు రెండు నెలలు అవుతుందని,హాస్టల్ కు వచ్చిన విద్యార్థులకు కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని అన్నారు.ఏ హాస్టల్ చూసిన అపరిశుభ్రంగా,విరిగిన కిటికీలు,పగిలిన తలుపులు,చెత్తా చెదారం,పిచ్చి మొక్కలతో నిండిన పరిసరాలు,అపరిశుభ్రమై టాయిలెట్లతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో అన్ని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ హాస్టల్లో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారనీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి బిఆర్ఎస్ విద్యార్థి విభాగం తరపున డిమాండ్ చేశారు.అదేవిధంగా రాష్ట్రంలోని హాస్టళ్లకు వసతులు కల్పించకపోతే బి ఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోడం వెంకటేష్,శ్రీనివాస్,తిరుపతి, పోతర్ల వంశీ,కోడి రోహిత్,తెంబరవేని శ్రీనివాస్, వావిలాల సాయికుమార్,గుత్తికొండ జయచందర్ పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

**సూర్య బోయినపల్లి**



భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ 64వ జన్మదినం సందర్భంగా బోయినపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు కూడా రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ కి రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరుశరాములు, చొప్పదండి బీజేపీ నియోజకవర్గం ఇన్చార్జి కుదారి నరసింహ చారి , బిజెపి సీనియర్ నాయకులు క్యాతం తిరుపతిరెడ్డి,మండల ఉపాధ్యక్షులు బోగోజి గంగాధర్ చారీ, మారం ఉపేందర్, తుమ్మన కిరణ్ కుమార్,బోటుకు తిరుపతి, బోయిని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### గాలిపల్లి, ఇల్లంతకుంటలో

## పెట్రోల్ బంకుల పున ప్రారంభం

**-ఎమ్మెల్యే కవ్వంపెల్లి, కొండూరు రాక**

**సూర్య. ఇల్లంతకుంట**

నేడు (బుధవారం)మండల కేంద్రమైన ఇల్లంతకుంట, గాలిపల్లి గ్రామాల్లో కో ఆపరేటివ్ సొసైటీల ఆధ్వర్యంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి పెట్రోల్, డీజిల్ బంకుల పునప్రారంభం చేయనున్నట్లు, ముఖ్య అతిథులుగా మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపెల్లి సత్యనారాయణ,కెడిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ రావులు హాజరైతున్నట్లు ఇల్లంతకుంట, గాలిపల్లి ప్యాక్స్ చైర్మన్లు రొండ్ల తిరుపతి రెడ్డి, అన్నాడి అనంతరెడ్డి లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి లు మంగళవారం వేర్వేరు ప్రకటన తెలిపారు.గతంలో ఈ బంకులు కాంజ్యూమర్ బంకులు కొనసాగిన విషయం తెలిసిందే.గాలిపల్లి లో ఉదయం11.00గం.లకు,ఇల్లంతకుంట లో 12.00గంటలకు ప్రారంభ కార్యక్రమం వుంటుందని, రైతులు, ప్రజలు, తాజా మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సీఎం సలహాదారును కలిసిన గల్ఫ్ జేఏసీ బృందం

**సూర్య ముస్తాబాద్**



గల్ఫ్ సంక్షేమ బడ్జెట్ కోసం,గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం కోసం 500 కోట్లు కేటాయించాలని గల్ఫ్ జేఏసీ బృందం హైదరాబాద్ లో మంగలవారం అది శ్రీనివాస్ చేతుల మీదుగా వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన గల్ఫ్ భరోసాను కార్యరూపం త్వరలోనే తేవాలని ముందుగానే మ్యానిఫెస్టోలో ఉన్న ఈ బడ్జెట్ ను కేటాయించాలని కోరారు.

## గ్రామాల బోర్ వెల్ పనుల తనిఖీ

**-జెడ్పీ సిఈఓ.ఉమా రాణి..**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం కోదురుపాక గ్రామములో బోర్ వెల్ పనులను తనిఖీ చేసిన జెడ్పి సీఈఓ ఉమారాణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని మంచినీటి బావిల వద్ద ,బోర్వెల్ల వద్ద శుభ్రంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఎంపీడీవో బీమా జయశీల , పంచాయతి కార్యదర్శి అంజలి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మద్యం మత్తులో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రానికి చెందిన నేవూరి ఆంజనేయులు(28) అనే వ్యక్తి సోమవారం రాత్రి మద్యం మత్తులో ఇంట్లో ఉరి వేసుకొనిఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేవూరి అంజనేయులు తన భార్యను కొట్టి తరుచు గొడవలు చేసుకొని కుటుంబ కలహాలతో సోమవారం రాత్రి ఇంట్లో పిల్లల కోసం కట్టిన ఉయ్యాలకి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడికి భార్య మమత, కూతురు,కుమారుడు ఉన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎస్ఐ అశోక్ తెలిపారు.

# హుజూరాబాద్ లో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పాపారావు బొంద వద్ద గల స్థలంలో ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలు ఆదివారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం సంభవించి దగ్ధమయ్యాయి. ఈ సంఘటనలో ఆ ప్రాంతంలో ఉన్న చిరు వ్యాపారుల 32 దుకాణాలు ఆహుతి కాగా సుమారు 70 లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది. బాధితుల కథనం ప్రకారం... ఆదివారం రాత్రి దుకాణాలు బంద్ చేసుకొని ఇంటికి వెళ్ళామని, అర్ధరాత్రి సమయంలో విద్యుదాఘాతంతో అగ్ని ప్రమాదం సంభవించిందని అన్నారు. ఒక్కసారిగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న దుకాణాల నుండి మంటలు చెలరేగడంతో ఈ సమాచారాన్ని పోలీసులకు, ఫైర్ అధికారులకు ప్రజలు సమాచారం ఇచ్చారు. ఎప్పుడు జన సమర్థంగా ఉండే ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు వాటిని అర్పడానికి ప్రయత్నం చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. ఫైర్ ఆఫీసర్ సంఘటన స్థలానికి వచ్చి మంటల తీవ్రతను చూసి మూడు ఫైర్ ఇంజన్లను పిలిపించి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఆ ప్రాంతంలో ఆగి ఉన్న కారు అగ్ని ప్రమాదానికి గురికాకుండా దూరంగా జరిపారు. ఒకవైపు చిరుజల్లులు పడుతున్నప్పటికీ మంటలు ఎగిసిపడ్డాయి. ఈ అగ్ని ప్రమాదం వల్ల 32 మంది చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. ఈ వ్యాపారంలో పండ్లు, కొబ్బరి బొండాలు,



చెప్పులు, బట్టలు, రబ్బరు సామాన్లు, మెకానికులు తదితర వ్యాపారులు భారీ ఎత్తున నష్టపోయారు.

**భారీగా నష్టపోయిన చిరు వ్యాపారులు......**

అగ్ని ప్రమాదం వల్ల ఆ ప్రాంతంలో వ్యాపారాలు చేసుకునే 32 మంది చిరు వ్యాపారులు భారీగా నష్టపోయారు. ఈ నష్టం వల్ల పలువురు వ్యాపారులు కోలుకోలేని స్థితిలో ఉన్నారు. రాత్రి తమ దుకాణాలను మూసి తెల్లవారి వచ్చేవరకు అగ్నికి ఆహుతి కావడంతో నిచ్చేస్టులయ్యారు. సంధ్య అనే చిరు వ్యాపారి తీవ్ర ఆవేదనకు గురై అనారోగ్యాన్ని గురి కావడంతో ఆమెను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందించారు.

**అగ్ని ప్రమాదంపై అనుమానాలు....**

ఆదివారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది విద్యుదాఘాతంతో జరిగిన ప్రమాదమా లేక కావాలని ఎవరైనా చేశారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ విషయంపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**వ్యాపారులను పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ప్రణవ్ బాబు**

హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదం వల్ల నష్టపోయిన చిరు వ్యాపారులను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వ్యక్తిగతంగా ఒక్కొక్క వ్యాపారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం తాను అందిస్తున్నట్లు తెలిపారు. బాధితులకు అండగా ఉండాలని అధికారులకు సూచించారు.

**ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా....**

జరిగిన అగ్ని ప్రమాదం వల్ల నష్టపోయిన బాధితుల పునరావాసం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు అన్నారు. ఈ సందర్భంగా వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి అండగా ఉంటానని పేర్కొన్నారు. కాగా సామాజిక సహాయకర్త, ఐటీసీ వైస్ చైర్మన్ సబ్బని వెంకట్ అగ్ని ప్రమాద బాధితులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. అగ్ని ప్రమాద సంఘటన ను హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, తహశీల్దార్ విజయ్ కుమార్, కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పరామర్శించారు.



## గురుకుల పాఠశాలాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- ఎమ్మెల్యే డాక్టర్ కపంపల్లి సత్యనారాయణ**

**సూర్య తిమ్మాపూర్**

రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం గురుకుల పాఠశాలాలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుంది అని కావున గురుకుల పాఠశాలలో చదువుకొనే విద్యార్థులు ఇంటర్నేషనల్ పాఠశాలలా విద్యార్థులతో పోటీ పడి మంచి ఫలితాలు సాధించాలనీ ఎమ్మెల్యే డాక్టర్ కపంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ నీ మంగళవారం ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. పాఠశాల సందర్శనకు విచ్చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.దాదాపు రెండు గంటలపాటు పాఠశాల మొత్తం కలియ తిరిగి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి దృష్టికి పలు సమస్యలు తీసుకరాగా అధికారులను పిలిపించి వెంటనే సమస్యలు పరిష్కారించాలి అని అదేశించారు. పాఠశాలలో కిచెన్ కూడా సందర్శించి విద్యార్థులకు మంచి నాణ్యమైన పౌష్టికహారం అందించాలని సిబ్బంది కి సూచించారు.ఈసారి పది, ఇంటర్ ఫలితాల్లో మన మానకొండూర్ నియోజకవర్గంలోని గురుకుల పాఠశాల రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించాలని రాష్ట్ర స్థాయి లో ర్యాంక్ సాధించిన విద్యార్థులకు, ఆ క్లాస్ టీచర్ నా స్వంతంగా లక్ష రూపాయల ప్రైజ్ మని అందిస్తాను అన్నారు.మీకు పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకవస్తే వెంటనే వాటినీ పరిష్కారిస్తాను అని స్థానిక శాసనసభ్యుడిగా నా పై ఆ బాధ్యత ఉంది అన్నారు.

## గాగిరెడ్డిపల్లేలో హైన దాడిలో ఆవు మృతి..

**- 25వేల ఆవు మృతితో రోదించిన యువ రైతు...**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లే గ్రామానికి చెందిన దెవునూరి వెంకటేష్ అనే యువరైతు వ్యవసాయ పోలం వద్ద సోమవారం రాత్రి కట్టెసిన ఆవుపై హైన దాడి చేసి హతమర్చినట్లు బాధితుడు వెంకటేష్ రోదిస్తూ తెలిపారు.ఈ సందర్భంగా రైతు వెంకటేశ్ మాట్లాడుతూ సోమవారం తెల్లవారు జామున పశువుల పాక వద్దకు వెళ్తుండగా హైనలు పారిపోతుండటాన్ని గమనించి వెళ్లి చూడగా ఆవును హతమర్చినట్లు చెప్పారు.దాదాపు 25వేల రూపాయాల విలువ చేసే ఆవు మృత్యువాత పడటంతో రైతు కుటుంబం కంటతడి పెట్టారు. బాధిత కుటుంబాన్ని గ్రామా తాజామాజీ సర్పంచ్ సన్నీల్ల వెంకటేశ్ పరామర్శించి ధైర్యం చెప్పారు.భాదిత యువ రైతు వెంకటేష్ ను ప్రభుత్వం అదుకునెలా ఆటవిశాఖ అధికారులు తీసుకోవాలని అధికారులను మాజీ సర్పంచ్ వెంకటేష్ కోరారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటా

## - బాధితులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన చిరు వ్యాపారులకు అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన హుజురాబాద్ లో అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని దుకాణాలను పరిశీలించి దుకాణ యజమానులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కుటుంబాలను పోషించుకోవడానికి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారి దుకాణాలు అగ్ని ప్రమాదంలో దగ్ధం కావడం తీవ్ర బాధాకరమని అన్నారు. అగ్ని ప్రమాదం వల్ల ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులకు ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన పలువురిలో తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్న వ్యాపారులు చాలామంది ఉన్నారని, వారికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించడానికి అధికారులు సహకరించాలని అన్నారు.



అగ్నిప్రమాదంలో కాలిపోయిన షాపులను పునర్నిర్మానానికి కృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. అగ్ని ప్రమాదం జరిగిన విషయంపై అధికారులు పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆయన సూచించారు.

**బాధిత కుటుంబాలకు 10 వేల ఆర్థిక సాయం**

అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయిన చిరు వ్యాపారులకు అండగా ఉంటానని, చిరు వ్యాపారుల దుకాణాలను పునర్నిర్మించడానికి తన వంతుగా వ్యక్తిగతంగా ఒక్కో బాధితునికి 10,000 ఆర్థిక సాయం అందిస్తానన్నారు.

సంఘటనకు సంబంధించి షార్ట్ సర్క్యూట్ జరిగిందా లేక ఇంకెవరైనా కావాలనే చేశారో తెలుసుకోవాలని పోలీస్ అధికారులను విజ్ఞప్తి చేశారు. కాగా అగ్ని ప్రమాదంలో షాపులు కాలిపోయిన విషయం తెలియడంతో సంధ్యనే మహిళ స్పృహ తప్పి పడిపోయింది. విషయం తెలుసుకున్న ఆమెను ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శించారు. అధైర్యపడవద్దని తప్పక అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, కేసిరెడ్డి లావణ్య, మారేపల్లి సుశీల, కుమారస్వామి, బాలకిషన్, గనిశెట్టి ఉమా మహేశ్వర్, తొగరు సదానందం, అపరాధ ముత్యం రాజు, ముక్క రమేష్, నాయకులు గందె శ్రీనివాస్, పూర్ణచందర్, కొండ్ర నరేష్, అనిల్, కుమార్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తండాలలో ఘనంగా శీత్ల భవాని తీజ్ ఉత్సవాలు

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలంలోని లోక్య నాయక్ తాండ, మంగ్య నాయక్ తాండ లో సిత్ల భవాని,తీజ్ పండగ ఉత్సవా లు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గిరి పుత్రులు తమ ఆరాధ్య దైవమైన శీత్ల భవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి ఉత్సవాలకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గిరి పుత్రుడు సాంప్రదాయబద్ధంగా చేసినటువంటి నృత్యాలు కోలాటం అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపిరాజ రెడ్డి, గ్రామ నాయకులు సక్రు నాయక్,రవి నాయక్, రమేష్ నాయక్,మంగీలాల్,మాజీ సర్పంచ్ రవి గౌడ్,గిరిజన సంఘ యువకులు,మహిళలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ లో ఘనంగా డాజిలే ఉత్సవాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు ప్రాథమిక విద్య చాలా విశిష్టమైనదని... దాని ప్రభావం విద్యార్థులపై చాలా గొప్పగా ... ఫలదాయకంగా ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక భగత్నగర్లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ప్రపంచ డాజిల్ డే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ వేడుకలను చాలా వినోదాత్మకంగా ఆలోచింపచేసే విధంగా వివిధ భోదనా పద్ధతుల ద్వారా విద్యార్థుల్లో ఆసక్తిని కలిగించి విషయాలను గుర్తు పెట్టుకునేలా చేశారు. ప్రత్యేకంగా చిన్నారులకు వివిధ రకాల వస్తువల ద్వారా ఆసక్తిని కలిగించి ఉషారుగా చేశారు.



ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సమాజంలో వెలువడుతున్న మార్పుల గూర్చి తెలియజేవల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలుపుతూ డాజిల్ డే చాలా వినూత్నమైన వేడుకలని, దీని ద్వారా భేదం చూపెట్టే విధానాలు కూడా తెలుసుంటారని తెలిపారు. దీని ద్వారా ప్రతిఒక్కరు వారి గ్రహించే శక్తిని పెంపొందించుకోవడమే కాకుండా సమతుల్యానికి తగిన చర్యలు తీసుకుంటారని డాజిల్ డే ద్వారా ప్రతిఒక్కరు ఏ విధంగా ఉషారుగా ఉంటారో తెల్సుకోవడమే కాకుండా వివిధ కార్యకలాపాలను నిర్వర్తించే విధివిధానాలను కూడా తెలుసుకుంటారని చెప్పారు. డాజిల్ డేకు పాఠశాలలో చాలా విశిష్టత ఉందని దీని ద్వారా జీవితాన్ని చాలా గొప్పగా మల్చుకోవచ్చని చెప్పారు. ప్రత్యేకంగా పాఠశాలలోని ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు హజ్రత్ ఇమాం హుస్సేన్ త్యాగం ప్రేరణ కావాలి

**సూర్య కరీంనగర్ టౌన్**

సమాజంలో దుర్మార్గం ప్రబలినప్పుడు, ఉన్మాదం జడలు విప్పినప్పుడు, విలువల హననం జరుగుతున్నప్పుడు, ప్రజాస్వామ్య వ్యవస్థ బీటలు వారుతున్నప్పుడు సమాజ శ్రేయోభిలాషులు, ప్రజాస్వామ్య ప్రియులు, న్యాయ ప్రేమికులు, పౌరసమాజం తక్షణం స్పందించాలి. న్యాయంకోసం, ధర్మం కోసం, మానవీయ విలువల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పరిధిలో శక్తివంచన లేకుండా పోరాడాలి. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడినప్పుడల్లా దాన్ని కాపాడుకోడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి. విలువల ప్రేమికులందరూ ఒక్కటిగా ముందుకు కదలాలి. దానికి ఇమామ్ త్యాగం స్ఫూర్తిగా నిలవాలి. ఎందుకంటే సత్యంకోసం, న్యాయం కోసం, ధర్మంకోసం, హక్కులకోసం, ఇస్లామీయ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం హజ్రత్ ఇమామ్ హుసైన్ (ర) అమరగతి పొందారు. ధర్మయుద్ధంలో అమరుడుకావడం మానవ సహజ భావోద్రేకాల పరంగా బాధాకరం కావచ్చునేమోగాని, విషాదం ఎంతమాత్రం కాదు. ముహమ్మద్ ప్రవక్త (స) నిర్యాణం తరువాత తొలి నలుగురు ఖలీఫాలు: సారధ్యంలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ జనరం జకమైన ప్రజాస్వామ్య పాలన పరిఢవిల్లింది. ఇస్లామీయ ప్రజాస్వా మ్యంలో మొట్టమొదటి సూత్రం, దేశం దైవానిది, దేశవాసులు ఆయన పాలితులు', అంతేకాని పాలకులు ప్రజలకు ప్రభు వులు ఎంతమాత్రం కాదు. ఇస్లామీయ రాజ్యానికి దైవభీతి, సచ్ఛీలత, జవాబుదారీతనం ప్రాణం లాంటివి. పాలకులు ఈ సుగుణాలకు ప్రతిరూపంగా, ఆదర్శంగా ఉ డేవారు అధికారులు, న్యాయమూర్తులు, సేనాపతులు, అన్నిశాఖల అధికారులు ఎంతో నిజాయితీ పరులుగా, న్యాయ ప్రేమికులుగా ఉండేవారు. అనుక్షణం దైవానికి భయపడుతూ, ప్రజాసేవలో ఎలాంటి లోటు రాకుండా జాగ్రత్తపడేవారు. ప్రజలకు సమాధానం చెప్పుకునే విషయంలో కూడా వారు, 'ఎప్పుడైనా, ఎక్కడైనా తాము ప్రజలకు జవాబుదారులు మని భావించేవారు. ప్రతిరోజూ సమాజుల సమయంలో ప్రజల్ని కలుసుకొని, వారి అవసరాలు తీర్చేవారు. అవసరమైన సూచనలు, హితవులు చేసేవారు. కాని ఖలీఫాల తదనంతర కాలంలో పరిస్థితులు మారిపోయాయి.. దైవభీతి, జవాబుదారీతనం, ప్రజాస్వామ్య భావనలకు భంగం ఏర్పడింది. యజీద్ రాచరికం రూపంలో పురుడు పోసుకున్న దుష్పరిణామాలు ఇస్లామీయ ప్రజాస్వామ్య భావనను, ఆ సూత్రాలను తుంగలో తొక్కాయి. ఈవిధంగా కుటుంబ పాలన, చక్రవర్తుల పరంపర ప్రారంభమైంది. ఈ దురదృష్టకర పరిణామాల కారణంగా ముస్లిం సమాజం నేటి వరకూ ఇస్లామీయ ప్రజాస్వామ్య స్ఫూర్తికి దూరంగానే ఉండిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఇస్లామీయ ప్రజాస్వామ్య పరిరక్షణకు హజ్రత్ ఇమామ్ హుసైన్ (ర) కంకణ బద్ధులయ్యారు. లక్ష్యసాధన కోసం ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కోడానికి సిద్ధపడ్డారు. విలువల పరిరక్షణ కోసం ప్రాణత్యాగానికైనా వెనుకాడలేదు. ప్రజాకంటకమైన రాచరిక వ్యవస్థను ఎదుర్కొన్న క్రమంలో సంభవించిన పరిణామ ఫలితాలు ఈనాడు. మనముందున్నాయి. ఇమామ్ హుసైన్ ఇంతటి ప్రమాదాన్ని కూడా లెక్కచేయకుండా వీరోచితంగా పోరాడి, ఇస్లామీయ ప్రజాస్వామ్య సంక్షేమరాజ్యాన్ని, దాని ప్రత్యేకతల్ని కాపాడుకోడానికి 'కర్బలా' సాక్షిగా ఒకవిశ్వాసి పోషించవలసిన పాత్రను ఆచరణాత్మకంగా నిరూపించారు. అందుకే ఆమహనీయుడు అమరుడై దాదాపు వేయిన్నర సంవత్సరాలు కావస్తున్నా, నేటికీ కోట్లాదిమంది ప్రజలకు, ప్రజాస్వామ్య ప్రియులకు ఆదర్శంగా, స్ఫూర్తిగా నిలుస్తున్నారు. అందుకే ప్రతియేటా 'మొహర్రం' పదవ తేదీన (యౌమె ఆషూరా) ఆయనగారి త్యాగాన్ని స్మరించుకుంటారు. ఈ నేపథ్యంలో చూసినప్పుడు హజ్రత్ ఇమామ్ హుసైన్ (ర) అమరత్వం ఆషామాషీ మరణంకాదు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ, ధర్మసంస్థాపన, దైవప్రసన్నతే ధ్యేయంగా సాగిన సమరంలో పొందిన వీరమరణం. అందుకని ఆయన ఏ లక్ష్యం కోసం, ఏ ధ్యేయం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అమరుడయ్యారో మనం దాన్నుండి స్ఫూర్తిని పొందాలి. సమాజంలో ప్రబలినప్పుడు, ఉన్మాదం జడలు విప్పినప్పుడు, విలువల హననం పోరాడి జరుగుతున్నప్పుడు, ప్రజాస్వామ్య వ్యవస్థ బీటలు వారుతున్నప్పుడు సమాజ శ్రేయోభిలాషులు, ప్రజాస్వామ్య ప్రియులు, న్యాయ ప్రేమికులు, పౌరసమాజం తక్షణం



స్పందించాలి. న్యాయంకోసం, ధర్మం కోసం, మానవీయ విలువల -కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పరిధిలో శక్తివంచన లేకుండా. పోరాడాలి. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిన ప్రస్తుత తరుణంలో దాన్ని కాపాడుకోడానికి ప్రతి ఒక్కరూ నడుం గించాలి. విలువలప్రేమికులందరూ ఒక్కటిగా ముందుకు కదలాలి. దానికి ఇమామ్ స్ఫూర్తి ప్రేరణ కావాలి. రేపు 10వ ముహర్రం యౌమే ఆషూరా సందర్భంగా ప్రత్యేక వ్యాసం

**ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్**
**మజ్లిస్ తహాపుజ్ ఖత్మె నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్**
**అధ్యక్షుడు కరీంనగర్ ఉమ్మడి జిల్లా**

# భద్రత తో కూడిన ఉత్పతిని సాధించాలి

**-ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియాలోని గనులకు సంబంధించి భద్రత, బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా పై ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర రావు మంగళవారం జిఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఓసిపి -1, ఓసిపి -2 ఉపరితల గనుల ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఓ.బీ(మట్టి వెలికితీత) లక్ష్యాల అంశాలపై చర్చించారు. ఆర్జీ -3 ఏరియా వివిధ విభాగాల పనితీరును విశ్లేషించారు. ఈ సందర్భంగా వివిధ గనుల అధికారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు, అలాగే నిర్దేశించిన బొగ్గు రవాణా చేయడానికి అనుగుణంగా తమ వంతు కృషి చేస్తూ, లక్ష్యాలను భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను చేపట్టాలని అన్నారు. ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి అందరము కలిసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించుకోవడానికి తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని అన్నారు. అలాగే ఉపరితల గనులలో వర్షాకాలం నీటి పంపులు సక్రమంగా నడిచే విధంగా తగు చర్యలు చేపట్టాలని, వర్షాకాలం ఉత్పత్తి కి అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్టు అధికారులు నలజాల రాధాకృష్ణ, కుర్మా రాజేందర్, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, ఐఈడీ డీజీఎం కాళెపు చంద్ర శేఖర్, సి హెచ్ పి డీజీఎం కాశీ విశ్వేశ్వర రావు , ఏరియా సర్వే అధికారి డి.జనార్ధన రెడ్డి, ఫారెస్ట్ డీజీఎం బి.కర్ణ, పర్యావరణ అధికారి పి.రాజా రెడ్డి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం.నాగరాజు, మేనేజర్లు ఉదయ్ హరిజన్, కే.వి.రామారావు లతోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.



# కోరుట్ల లో వనమహోత్సవం

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో ఏకీన్పూర్ నందుగల సాయిబాబా మందిరం సమీపంలో వనమహోత్సవం కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా టెకోమ, వేప,కానుగ, గుల్మోర్ వంటి మొక్కలు నాటి వాటి రక్షణ కోసం ట్రీ గార్డ్స్ అమర్చడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ వనమహోత్సవం కార్యక్రమంను ఒక బాధ్యతగా స్వీకరించి మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు పాటుపడాలని అలా వాటిని సంరక్షించినప్పుడే వనమహోత్సవం విజయవంతం అవుతుందని అంతేకాకుండా పర్యావరణంకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, వార్డ్ కౌన్సిలర్ బద్ది సుజాత మురళి, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాశిరెడ్డి మోహన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, నాయకులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్టీ గురుకుల పాఠశాలలో ని సమస్యలు పరిష్కరించాలి

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని ఒడ్డెలింగాపూర్ గ్రామం లో గల ఎస్టీ గురుకుల పాఠశాలను మంగళవారం ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పాఠశాల లోని వివిధ రకాల సమస్యలను కాయితి శంకర్ దృష్టికి తీసుకు రాగా,స్పందించిన ఆయన రాయికల్ ఎం.పి.డి.ఓ చిరంజీవికి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు వేల్పుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళ శక్తి యూనిట్ల ఏర్పాటు పరిశీలన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల్లో అంబారిపేట, చల్ గల్ గ్రామాల్లో మహిళ సంఘాల సభ్యురాళ్లచే ఆయా మహిళ శక్తి యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి వివిధ అంశాలను జిల్లా ప్రాజెక్టు అధికారి వెంకటేష్ మంగళవారం పరిశీలించారు. నాటు కోళ్ల పెంపకం, బ్యుప్లయ్ యూనిట్లు, పిండి,మిర్చి, పసుపు గిర్ని యూనిట్లు,పాడి గేదెల పెంపకం, క్యాంటీన్ ఏర్పాటు,ఆహార ఉత్పత్తి కేంద్రాలు,హెూటల్ నిర్వహణ తదితర అంశాలను లబ్ధిదారుల తో మాట్లాడి యూనిట్ల ఏర్పాటు,రుణ సౌకర్యం తదితర అంశాలను పరిశీలించారు. మహిళ సంఘాల సభ్యులు ఆదయాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ శక్తి కార్యక్రమాల ద్వారా వివిధ రకాల యూనిట్ల ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందుకోసం మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎపియం వి.గంగాధర్, సి.సి.లు విద్య సాగర్, గంగారాం,వి.ఓ.అధ్యక్షురాలు కళావతి,వి.ఓ.ఏ.లు శేఖర్, లౌక్య పలువురు సభ్యులు తదితరులు ఉన్నారు.

# వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు వినతి

**సూర్య మెట్‌పల్లి:-**



పట్టణంలోని పాత బస్టాండ్ వెల్లుల్ల రోడ్ లో వర్షపు నీరు నిలచి వాహనదారులకు, కూరగాయలు అమ్మే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని. వెల్లుల్ల రోడ్ లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని. మున్సిపల్ కమిషనర్ మోహన్ కు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యామ రాజయ్య, జాకీర్, గౌస్, నిస్సార్, సద్దాం తదితరులు ఉన్నారు.




# రక్త పరీక్ష శిబిరం

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లాలోని స్థానిక హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో మంగళవారం పాఠశాల ఆవరణలో ఉచిత రక్త పరీక్ష శిబిరం నిర్వహించారు. 9, 10వ తరగతి విద్యార్థులు జీవశాస్త్ర పాఠ్యాంశంలో భాగంగా రక్తపరీక్షలు నిర్వహించారు. ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించి వారి రక్తం ఏ వర్గానికి చెందినదో వివరించారు. రక్తం తక్కువగా ఉండటం వల్ల ఎటువంటి అనారోగ్యాలు వస్తాయో వాటిని అధిగమించడానికి తీసుకోవలసిన ఆహార పదార్థాల గురించి విద్యార్థులు అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# CEIR పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ...

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన బాస రాము గత నెల తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడం జరిగింది. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా CEIR పోర్టల్ టెక్నాలజీ ద్వారా విచారణ చేపట్టిన పోలీస్ లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని నెల్లూరు జిల్లా లో ఉన్నట్లుగా గుర్తించి మొబైల్ ఫోన్ రికవరీ చేసి బాధితుడికి మంగళవారం ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ అందించారు.

# అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## -సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలాన్ని నిలిపివేయాలి -సిపిఐజిల్లాకార్యదర్శి మర్రి వెంకటస్వామి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి డిమాండ్ చేసినారు.మంగళవారం రోజునఏఐటి యుసి జిల్లా కార్యవర్గ సమావేశం గణేష్ నగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్లో కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ అధ్యక్షతన జరిగినది.ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్లను ప్రైవేటీకరణ చేయడానికి పావులు కదుపుతున్నదని అందులో భాగంగానే సింగరేణి బొగ్గు బ్లాక్ ల ప్రైవేటీకరణ వేలాన్ని చేపట్టిందని దీనికి కాంగ్రెస్ మద్దతు పలుకుతుందని వెంటనే బొగ్గు బ్లాక్ ల ప్రైవేట కరణ వేలాన్ని నిలిపివేయాలని అలాగే దేశంలో కార్మిక సంస్కరణల పేరుతోటి 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కొడులుగా చేయడం అనేది జరిగినది వెంటనే విరమించుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని 55 సంవత్సరాలు దాటినటువంటి కార్మికులందరికీ పెన్షన్ వచ్చే విధంగా చూడాలనికోరారు.అన్ని ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు హెల్త్ కార్డులు,ఇఎస్ఐ హాస్పిటల్స్ సౌకర్యం, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అలాగే ఇతర రాష్ట్రాల కార్మికులు రావడం వల్ల కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి అసంఘటితరంగా కార్మికులకు ఉపాధి దెబ్బతినే ప్రమాదం ఉంది కావున కార్మిక శాఖ, ప్రభుత్వం వారందరికీ కనీస వేతనాలు వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఊష్ట్రం లోకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు అసంఘటిత రంగ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అనేక హామీలు ఇవ్వడం జరిగినది హామీలన్నిట్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరినారు.రానున్న కాలంలో కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ కార్యకర్తలు ముందుండి పోరాటాలకు సిద్ధం కావాలని మర్రి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ ,టేకుమల సమ్మయ్య , గౌరవ అధ్యక్షులు కాసెట్టి లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు దామోదర్, కార్యదర్శులు బెజ్జంకి కాళిదాసు, పిట్టల శ్రీనివాస్, జంగ శంకర్, బొజ్జ సాయిలు, కడారి బీరయ్య, బాగోతం వీరయ్య, కొమురయ్య, ఓర్సు కొమురయ్య ,అంజయ్య, రాజయ్య, లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులకు రక్షణ కవచాలు పంపిణీ

### -పొన్నంకు గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు

సూర్య, చొప్పదండి



గీతా కార్మికులు తాటి చెట్లు ఎక్కి ప్రమాద బారిన పడకుండా ఉండటానికి కాటమయ్య రక్షణ కవచం మోకులు ఉచితంగా పంపిణీ చేస్తున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గీతా కార్మికుల ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితం అయిన రక్షణ కవచాలు గౌడ బిడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడన్న ల కోసం కాటమయ్య రక్షణ కవచం మొకులు ఉచితంగా పంపిణీ చేశారని తెలిపారు.రానున్న రోజుల్లో తెలంగాణలోని అన్ని జిల్లాలలో గీతా కార్మికులకు అందించనున్నారని తెలిపారు.ఈ రక్షణ కవచం వలన రానున్న రోజులో ఎవరు గీతా కార్మికులకు ప్రమాదాలు జరుగవని సంతోషం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం గీతా కార్మికుల కోసం గతంలో ఎన్నో ప్రభుత్వ పథకాలు మంజూరు చేసిందన్నారు. ముఖ్యంగా గీతా కార్మికులకు 50 సంవత్సరాలకే పెన్షన్,5 ఎకరాల ప్రభుత్వ భూమి ఇచ్చుటకు జి ఓ ఇచ్చారన్నారు.రాబోవు రోజుల్లో తప్పకుండా గీతా కార్మికులను ఆదుకుంటారు అని ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

సూర్య మెట్‌పల్లి



రానున్న గ్రామపంచాయితీ, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి బిజెపి పార్టీ సత్తా చాటాలని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు జిల్లా నుండి రెండు స్థానాలు కైవసం చేసుకోవడం సంతోషదాయకం అన్నారు. ప్రతి కార్యకర్త జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి అభివృద్ధిని వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్దె భూమన్న, వెంకటరమణి, వడ్డేపల్లి శ్రీనివాసన్, చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్ జనరల్ సెక్రెటరీ యాదగిరి బాబు, మధుకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్, భోగ శ్రావణి, బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, దోనికేలా నవీన్, రుద్ర శ్రీనివాస్,కన్న అంజయ్య, పిల్లి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, ఎర్ర లక్ష్మి, భాగ్యలక్ష్మి, గోపాల్ రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్, గుంటుక సదాశివ్,విజయ్, నరేష్ ,శ్రీకాంత్, క్రాంతి, జిల్లా మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు

## బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన ప్రగతి విద్యార్థిని

సూర్య, రాయికల్



ఈనెల 15న వెలువడిన బాసర ట్రిపుల్ ఐటీ ఫలితాలలో రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి హైస్కూల్ విద్యార్థిని మారంపెల్లి వర్షిణి ప్రవేశ అర్హత సాధించింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ , ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయ బృందం మారంపల్లి వర్షిణి ని అభినందించారు. రాయికల్ మండలం లోని ప్రైవేట్ పాఠశాల నుండి ఒకే ఒక్క విద్యార్థి ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.

## వ్యక్తి ఆత్మ హత్య

సూర్య ఎండపల్లి

మానసిక స్థితి సరిగా లేక యువకుడు ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మంగళ వారం ఎండ పల్లి మండలం కొండా పూర్ గ్రామంలో చోటు చేసుకుంది.వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ కథనం మేరకు ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పిట్టల రాయమల్లు(42)గతంలో ఉపాధి నిమిత్తం సింగపూర్ దేశం కి వెళ్లి పది సంవత్సరాలు వెళ్లి స్వదేశం వచ్చి స్వయం ఉపాధి గా పంక్చర్ షాప్ పెట్టుకొని జీవనం సాగించేవాడ నీ, తల్లి పరిస్థితి గురించి రాయమల్లు తరచు ఆలోచిస్తూ మానసికంగా బాధపడుతూ ఉండేవాడని తెలిపారు. రోజూ లాగే మంగళ వారం ఉదయాన్నే నిద్రలేచి భార్య స్వరూపని నిద్రలేపగా, స్వరూప వెళ్లి బయట పనిచేసుకుంటుండగా రాయమల్లు ఇంటి లోపలికి వెళ్ళి ఉరివేసుకుని ఆత్మహత్య కు పునుకోగా భార్య స్వరూప వెళ్లి ఇంట్లో చూడగా ఇంటిలోని ఫ్యాన్ కి నైలన్ త్రాడుతో రాయమల్లు ఉరి వేసుకొని మృతి చెంది ఉన్నాడని తెలిపారు.మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు కీర్తన(10), ప్రణితి(4) ఉన్నారు మృతుడి భార్య పిట్టల స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

## రేషన్ కార్డుల ప్రాతిపదికపై రుణమాఫీ రేషన్ కార్డులు ఏవి

:సూర్య మేడిపల్లి



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గద్దెనెక్కిన ఇప్పటికీ ఏడు నెలలు గడిచినా రాష్ట్రం లో పేదలకు ఇంతవరకు రేషన్ కార్డులు మంజూరు చేయలేదు కానీ రేషన్ కార్డుల ప్రాతిపదికన రుణమాఫీ చేస్తాం అనటం సిగ్గుచేటని బీ జె పీ పార్టీ కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ క్యాతం దశరథ్ రెడ్డి మంగళవారం రోజు ధ్వజమెత్తారు.ఎన్నికలకు ముందు రైతు భరోసా ఎకరానికి 15000వెలు ఇస్తామని అన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయకుండా మాటల గారడి చేయటం ఏంటని ప్రశ్నించారు. వరి కి మద్దతుగా బొనస్ క్వింటాల్ కు 500రూపాయలు ఇస్తామని రైతులకు హామీ ఇచ్చి కేవలం సన్న వరి కి ఇస్తామని మాటతప్పటం ఏంటని ఎద్దేవా చేశారు.ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు పై క్వింటాల్ కు 500రూపాయలు బొనస్ ఇవ్వాలి,వెంటనే రైతు భరోసా అమలు చెయ్యాలి,అర్హత ఉన్న రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయ్యాలి అని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నాం.హామీలు సక్రమంగా జరుగక పోతే తెలంగాణ రైతాంగం తెగువతో తిరుగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని,రైతుల పక్షాన నిలబడి పెద్దయెత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## డా. పేట భాస్కర్ ను సన్మానించిన ప్రజాసంఘాల నాయకులు

సూర్య -కోరుట్ల



జాతీయ స్థాయి సామాజిక ఉద్యమ నేత తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ జాతీయ స్ఫూర్తి సేవ రత్న అవార్డు అందుకున్న సందర్భంగా మంగళవారం తన నివాసంలో కోరుట్ల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, అంబేద్కర్ సంఘాల నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, శనిగారపు రాజేష్, గడ్డం గంగాధర్, చిట్యాల రాజేష్,అభిలాష్ లు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేట భాస్కర్ ముప్పై సంవత్సరాలుగా ప్రజాఉద్యమాలలో తనదైన శైలిలో దళిత బహుజన ప్రజలను చైతన్య పర్చడంలో ముందున్నారని కోరుట్ల రెవెన్యూ డివిజన్ సాధనతో పాటు జాతీయ స్థాయిలో రాజ్యాంగ రక్షణే లక్ష్యం గా సదస్సులు నిర్వహిస్తు ప్రజాహిత కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను జాతీయ సేవరత్న అవార్డు రావడం అభినందనీయమన్నారు.

## బండి సంజయ్ అసమర్థుడు అన్నవ్ గదా...

# అంతలోనే అసాద్యుడు ఎలా అయ్యిండో?

### -మేయర్ సునీల్ రావు వాఖ్యలను ఖండించిన సుడా చైర్మన్

సూర్య కరీంనగర్ టౌన్



మొన్నటి వరకు ఎంపిగా బండి సంజయ్ కుమార్ విఫమలయ్యాడనీ అసమర్థుడనీ కరీంనగర్ పట్టణ అభివృద్ధికి ఒక్క పైసా నిధులు తీసుకురాలేదని అభివృద్ధి పై అసలు అవగాహనే లేదని మాట్లాడిన మేయర్ సునీల్ రావు ఇప్పుడు పట్టణ అభివృద్ధికి బండి సంజయ్ కుమార్ వందల కోట్ల నిధులు తీసుకు వచ్చిండనీ మాట్లాడిన తీరుకు ఊసరవెల్లులే సిగ్గుపడే పరిస్థితి వచ్చిందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మేయర్ సునీల్ రావు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పై గతంలో మాట్లాడిన వీడియోను ఇప్పుడు మాట్లాడిన వీడియోను చూపించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలలో విలువలు పాటించాలని పట్టణ ప్రథమ పౌరుడిగా ప్రజలకు ఆదర్శవంతంగా ఉండాలని రాజకీయాల పేరుతో ఎన్ని అబద్దాలైన ఆడవచ్చునేది కరెక్ట్ కాదని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రతి ఒక్కరం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అందులో ఎటువంటి అనుమానం సునీల్ రావుకు అవసరం లేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో నాయకులు దన్న సింగ్,అబ్దుల్ రహేమాన్,షబానా మహమ్మద్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దాసరి నర్సింహ రెడ్డి,పెద్దిగారి తిరుపతి, మహమ్మద్ భారీ,కీర్తి కుమార్,కిరణ్ రెడ్డి, అష్రఫ్,ఖలీల్,నరేష్,జమీల్,హనీఫ్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలి

### - ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ

సూర్య మానకొండూర్



ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. 75వ వన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా మానకొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆయన ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అంతకు ముందు బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. త్వరగాతిన భవన నిర్మాణం పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ మాట్లాడుతూ వన మహెూత్సవం కార్యక్రమాన్ని 1950లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పట్లో కేంద్రమంత్రిగా ఉన్న కేఎం.మున్ని నాంది పలికాలని నేటికీ 75 ఏళ్లు నిండి స్వర్ణోత్సవాలు చేసుకుంటున్నామని తెలిపారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా 20 కోట్లు మొక్కలు పెంచడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమన్నారు. అలాగే ఒక్కొక్క వ్యక్తి ఇంటి ఆవరణలో గాని వ్యవసాయ భూముల వద్ద కానీ పండ్ల చెట్లను కనీసం ఒక మొక్కను పెంచాలన్నారు. ప్రపంచ దేశాలు బ్యాన్ చేసిన కోనో కార్పస్ మొక్కలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో కోట్ల రూపాయలు వెచ్చించి దోచుకున్నారని కాలుష్యం కు హాని కలిగించే మొక్కలను నాటారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, గసికంటి సంపత్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి ,రామిడి తిరుపతి, కొత్తకొండ శంకర్, రామిడి తిరుమల్ రెడ్డి,మర్రి ఓదెలు పాల్గొన్నారు...

## వివిధ స్థాయిలో భీమ్ ఆర్మీ ఇన్చార్జిల నియామకం

సూర్య తిమ్మాపూర్



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపెల్లి గ్రామంలో భీమ్ ఆర్మీ కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఎలుకతుర్తి గణేష్ అధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు వనం మహేందర్ హాజరైనారు. ఈ సమావేశంలోఆర్మీ కరీంనగర్ జిల్లా టౌన్ సెక్రటరీ గా దొబ్బాల పవన్ కుమార్, మానకొండూర్ నియోజకవర్గ భీమ్ ఆర్మీ అధ్యక్షులుగా ఎల్కతుర్తి జితేందర్, తిమ్మాపూర్ మండలం భీమ్ ఆర్మీ అధ్యక్షులుగా ఎలుకతుర్తి రాజశేఖర్, యూత్ వింగ్ అధ్యక్షులుగా పసులా రాహుల్ లను నియామకం జరిపి వారికి నియామక పత్రాలను అందజేయడం జరిగింది అని జిల్లా ఇంచార్జ్ ఎలుకతుర్తి గణేష్ తెలిపారు.

# సింగరేణి బొగ్గు వినియోగదారులతో సమన్వయానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు

**-ఇతర కంపెనీ తో పోలిస్తే సింగరేణి లో వినియోగదారులకు ఎన్నో వెసులుబాట్లు**
**-వాళ్ళు వినియోగదారులు కాదు-మా ప్రగతి భాగస్వాములు**
**-వినియోగదారుల సూచనలపై తక్షణ చర్యలు**
**-ఈ-వేలం వినియోగదారులతో సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం**



**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న అనేక పరిశ్రమలకు బొగ్గునందిస్తున్న సింగరేణి సంస్థ తన వినియోగదారుల పట్ల స్నేహపూరితంగా వ్యవహరిస్తుందని, వారిని వినియోగదారులుగా కాకుండా ప్రగతి భాగస్వాములుగా గుర్తిస్తుందని, వారి సౌకర్యం కోసం ఒక ప్రత్యేక సమన్వయ సెల్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి నేనావత్ బలరాం పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం సాయంత్రం జరిగిన ఈ-వేలం (ఈ యాక్షన్) వినియోగదారులు, వ్యాపారుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. సింగరేణి బొగ్గును వినియోగిస్తున్న సుమారు 80 కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని తమ తరపున కొన్ని సూచనలు చేయగా దీనిపై వెంటనే స్పందించిన సంస్థ చైర్మన్ బొగ్గు వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సమాచార లోపం లేకుండా ఉండేందుకు ఒక ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయనున్నామని, దానిలో తాను కూడా ఉంటాను కనుక ప్రతి సమస్యను తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. దీనిపై వినియోగదారులు తమ హర్షం వ్యక్తం చేశారు.

**సింగరేణిలో వినియోగదారులకు వెసులుబాట్లు అనేకం :-**

ఈ సందర్భంగా చైర్మన్ అండ్ ఎండి ఎన్.బలరాం మాట్లాడుతూ దేశంలోని ఏ ఇతర బొగ్గు సంస్థల్లో లేనివిధంగా సింగరేణిలో ఈ-వేలం వినియోగదారులకు అనేక వెసులుబాట్లను కల్పించామన్నారు. కోల్ ఇండియాలో ఈ-వేలం సేల్ ఆర్డర్ కాలపరిమితి కేవలం 45 రోజులు ఉండగా సింగరేణిలో ఇది 90 రోజులుగా ఉందని పేర్కొన్నారు. ఎవరైనా వినియోగదారులు ఈ కాల పరిమితిని ఇంకా పెంచమని సమంజసమైన కారణం చూపితే వారికి మరో 90 రోజుల పాటు సేల్ ఆర్డర్ కాల పరిమితిని పెంచే వెసులుబాటును కలిగిస్తున్నామన్నారు. ఈ సౌకర్యం కోల్ ఇండియాలో లేదని తెలిపారు. ఇతర బొగ్గు కంపెనీలలో ఈ-వేలం తర్వాత పూర్తి సొమ్ము చెల్లించడానికి కేవలం 13 రోజుల కాలపరిమితి మాత్రమే ఉండగా సింగరేణిలో దీనిని 27 రోజుల పనిదినాల కాలపరిమితిగా నిర్ణయించామన్నారు. ఎవరైనా ఈ-వేలం వినియోదారుడు బొగ్గు తీసుకుంటున్న క్రమంలో సేల్ ఆర్డర్ ను రద్దు చేసుకోవాలి అనుకుంటే ఆన్లైన్ ద్వారా ఆ విషయాన్ని తెలియజేసినప్పుడు రద్దు ప్రక్రియకు అంగీకరించటమే కాక వెంటనే సంబంధిత బొగ్గు డిపాజిట్ ను వెనక్కి చెల్లించడం జరుగుతుందన్నారు. ఇతర కంపెనీలలో విద్యుత్తేతర వినియోగదారులకు రిజర్వ్ ప్రైస్ 20శాతం ఉండగా సింగరేణిలో ఇది కేవలం 5శాతం మాత్రమేనని, ఇది వినియోగదారులకు ఎంతో వెసులుబాటు కలిగించే విషయమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా సింగరేణి సంస్థలో ఎస్.ఏ.పి ద్వారా పూర్తి కంప్యుటరైజేషన్ తో వినియోగదారులకు సంబంధించిన అన్ని రకాల లావాదేవీలు నిర్వహిస్తున్నామని వినియోగదారులు తమ ఇంటి వద్ద నుండే సేల్ ఆర్డర్ లు పొందడం, సొమ్ము చెల్లించడం, బొగ్గు పొందటం వంటివి చాలా సులువుగా సింగిల్ విండో పద్ధతిలో చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు . ఇన్ని విధాలుగా సింగరేణి సంస్థ వినియోగదారులతో స్నేహపూరిత వ్యాపార బంధం కలిగి ఉన్న నేపథ్యంలో దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ తాను ఏటా ఉత్పత్తి చేస్తున్న 700 లక్షల టన్నుల బొగ్గులో ఎక్కువ శాతం థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేస్తుందని, మిగిలిన దానిలో ప్రధానంగా సిమెంట్, స్పాంజ్ ఐరన్, ఎరువులు, మందులు, పేపర్, సిరామిక్స్ వంటి కర్మాగారాలకు సరఫరా చేస్తూ ఆ కంపెనీల అభివృద్ధితో పాటు దేశ అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. కేంద్ర బొగ్గు శాఖ ఆదేశం ప్రకారం ఈ-వేలం ప్రక్రియ నీ 2007లో ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటివరకు 408 లక్షల టన్నుల బొగ్గును విక్రయించాలని ఇటీవల కాలంలో ఏడాదికి సగటున 25 లక్షల టన్నుల బొగ్గును ఈ-వేలం ద్వారా వినియోగదారులకు, ట్రేడర్లకు అమ్మడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ వినియోగదారులకు నాణ్యమైన బొగ్గుని సకాలంలో అందజేస్తుందని హామీ ఇచ్చారు. సంస్థ ఛైర్మన్ తొలిసారిగా తమతో సమీక్షించడం, నిరంతర సమాచారం కోసం ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం పట్ల ఈ-వేలం ప్రతినిధులు తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరాం తో పాటు జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) జి.దేవేందర్, అడిషనల్ జనరల్ మేనేజర్ ఎన్.వి. రాజశేఖర్ రావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ రవి వాస్తవ, తదితరులు పాల్గొన్నారు.

## జీవోలను సవరించి న్యాయం చేయాలి

**-పి ఆర్ టి యు**

**సూర్య, హుజురాబాద్**



ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 11 ,12 లను సవరించి బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు ఎల్ ఎఫ్ ఎల్. హెచ్ఎంలుగా అవకాశ కల్పించి న్యాయం చేయాలని పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు ముసుకు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్రి జైపాల్ రెడ్డిలు కోరారు. మంగళవారం హుజూరాబాద్ పట్టణంలో పిఆర్టియు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో వల్ల ఎంతోమంది బీఈడీ చేసిన ఉపాధ్యాయులు పదోన్నతులు లేక నష్టపోయారని అన్నారు. 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. పాఠశాలలో పరిశుభ్రత ఉండడం కోసం పారిశు ధ్య కార్మికులను నిర్మించాలని అన్నారు. ఈ సమావేశంలో పి ఆర్ టి యు నాయకులు పాకాల ప్రభాకర్ రెడ్డి, కేతిరి వెంకట నరసింహారెడ్డి, ఆగన్న సహోదరు రాంరెడ్డి కొండ సత్యం , సాంబమూర్తి, తిరుపతిరెడ్డి, మాధవరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పోలీసు సిబ్బందికి సన్మానం

**సూర్య-గోదావరిఖని:**



పట్టణంలోని రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఆరేళ్లుగా సమర్థవంతమైన విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న పోలీసు సిబ్బందికి మంగళవారం సాయంత్రం ఇక్కడి ట్రాఫిక్ సీఐ పి.రాజేంద్రప్రసాద్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీసులు బదిలీపై ఎక్కడికి వెళ్ళినా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు పూర్తిస్థాయిలో పోలీసులు సేవలు అందించాలని సూచించారు. విధి నిర్వహణలో ఎక్కడ కూడా అలసత్వం ప్రదర్శించకూడదని, బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా విధులు నిర్వర్తించి పోలీసు శాఖ కీర్తి ప్రతిష్టలను మరింతగా పెంచుకోవాల్సిన బాధ్యత ప్రతి పోలీసుపై ఉందని గుర్తు చేశారు. అనంతరం బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ రాజేశం, కానిస్టేబుళ్లు రాజమౌళి, లక్ష్మణ్, సంపత్ కుమార్, అశోక్ ను సిఐతో పాటు తోటి సిబ్బంది కూడా సన్మానించారు.

## వ్యక్తి ఆత్మ హత్య

**సూర్య ఎండపల్లి**

మానసిక స్థితి సరిగా లేక యువకుడు ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మంగళ వారం ఎండ పల్లి మండలం కొండా పూర్ గ్రామంలో చోటు చేసుకుంది.వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ కథనం మేరకు ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పిట్టల రాయమల్లు(42)గతంలో ఉపాధి నిమిత్తం సింగపూర్ దేశం కి వెళ్లి పది సంవత్సరాలు వెళ్లి స్వదేశం వచ్చి స్వయం ఉపాధి గా పంక్చర్ షాప్ పెట్టుకొని జీవనం సాగించేవాడ నీ, తల్లి పరిస్థితి గురించి రాయమల్లు తరచు ఆలోచిస్తూ మానసికంగా బాధపడుతూ ఉండేవాడని తెలిపారు. రోజూ లాగే మంగళ వారం ఉదయాన్నే నిద్రలేచి భార్య స్వరూపని నిద్రలేపగా, స్వరూప వెళ్లి బయట పనిచేసుకుంటుండగా రాయమల్లు ఇంటి లోపలికి వెళ్ళి ఉరివేసుకుని ఆత్మహత్య కు పునుకోగా భార్య స్వరూప వెళ్లి ఇంట్లో చూడగా ఇంటిలోని ఫ్యాన్ కి నైలన్ త్రాడుతో రాయమల్లు ఉరి వేసుకొని మృతి చెంది ఉన్నాడని తెలిపారు.మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు కీర్తన(10), ప్రణితి(4) ఉన్నారు మృతుడి భార్య పిట్టల స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ.

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంతోపాటు రామాజీపేట గ్రామానికి చెందిన పలువురి కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు.రాయికల్ పట్టణానికి చెందిన మాజీ ఎంపిటీసీ సింగని రమేష్ యొక్క కుమారుడు,కోడలు ప్రమాదవశాత్తు గాయపడగా వారిని పరామర్శించి,యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే రామాజీపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంటి శస్త్ర చికిత్స జరగగా ఆయనను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు.వీరి వెంట కాంగ్రెస్ నాయకులు రవీందర్ రావు,గోపి రాజిరెడ్డి,మ్యాకల రమేష్, కొయ్యడి మహిపాల్ రెడ్డి,బత్తిని చిన్న భూమయ్య, దివాకర్ రెడ్డి, రామ్ రెడ్డి,లక్ష్మీపతిరావు,కిరణ్ రెడ్డి, సుధీర్ రెడ్డి,హరీష్ రావు,రాములు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్(CBSE)లో కౌన్సిల్ ఎన్నికలు...

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో(CBSE) కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది.సోషల్ (HOD&Vice-Principal) T.ప్రసాద్ ఆధ్వర్యంలో పిల్లలకు ఎన్నికల పైన అవగాహన, నాయకుల యొక్క కర్తవ్యాలు తెలియపరచడానికి ఎన్నికలు నిర్వహించడం జరిగింది. నాలుగు రోజుల కిందట ఎన్నికలకు Head Boy,Head Girl,Deputy Head Boy, Deputy Head Girl, Sports Captain, Event Affairs Incharge విభాగాలకు నామినేషన్ తీసుకోని మూడు రోజులు వారు ప్రచారం చేసి, శనివారం రోజున ఎలక్షన్ ఉదయం పూట నిర్వహించి, మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు జరిగింది. ఎలక్షన్లో 91.5శాతం ఓటింగ్ జరిగిందని తెలిపారు. మంగళవారం రోజున విజేతల్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి Right to Vote గురించి విద్యార్థులకు వివరించి, విజేతలుగా నిలిచినటువంటి అభిషేక్–Head Boy, ప్రేసి– Head Girl%, ЀçdŸCÙ -Deputy Head Boy, సన్నిధి–Deputy Head Girl%, అవినాష్–Sports Captain, విశ్వ–Event Affairs Incharge అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ V.నిరంజన్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**



మానకొండూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, తాళ్లపల్లి శేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలు మానకొండూర్ లోని పల్లె మీద చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల మధ్య మంగళవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.మండల నాయకులు మాట్లాడుతూ శేఖర్ గౌడ్ రానున్న రోజుల్లో మరిన్ని అత్యున్నపదవులు వరించాలని. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల మధు, ఎరుకుల శ్రీనివాస్ గౌడ్,నల్ల గోవిందరెడ్డి, పడాల సతీష్ గౌడ్, దండబోయిన శేఖర్, శాతరాజు యాదగిరి, గోపు ఈశ్వర్ రెడ్డి, రాయికంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షయను సన్మానించిన ఎమ్మెల్యే సత్యనారాయణ

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూరు చెందిన కుందేళ్ళ అక్షయ బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సంపాదించిన విషయం తెలిసిందే కాగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తన క్యాంపు కార్యాలయంలో అక్షయను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు మాజీ ఎంపీటీసీ సభ్యుడు గోశెట్టి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు గసిగంటి సంపత్,జడల రమేష్, బండి మల్లేశం, కుందేళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన వీణాధరి విద్యార్థి

**సూర్య,చొప్పదండి**



మండల కేంద్రంలోని వీణాదరి పాఠశాలకు చెందిన హర్షవర్ధన్ గత సంవత్సరం నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 10 జీపీఏ సాధించి, అత్యంత ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో పాఠశాల కరస్పాండెంట్, ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థి హర్షవర్ధన్ ను పుష్పగుచ్ఛముతో అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధన కోసం, ప్రణాళికాబద్ధంగా నిరంతరం కృషి చేయాలని అన్నారు. అంతేకాకుండా, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు అందించిన సహకారంతో ప్రతి సంవత్సరం అత్యున్నత విద్యా ప్రమాణాలను సాధిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పొలాల మధ్యలో ఉన్నట్రాన్స్ఫార్మర్ను మరొక చోటికి మార్చండి

**సూర్య -కోరుట్ల**



యూసుఫ్ నగర్ గ్రామంలో పొలాల మధ్యలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ను మరొక చోటికి మార్చాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరంవిద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో అదే గ్రామానికి చెందిన పంతంగి ఈశ్వరమ్మఅనే మహిళ రైతు మృతి చెందడం జరిగిందని, అప్పటినుండిఇప్పటికి వరకు కూడా విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ను నీటిలో నుండి మరోచోటికి మార్చాలని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా లాభం లేకుండా పోయింది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా విద్యుత్ అధికారులు కళ్ళు తెరిచి ఈ ట్రాన్స్ఫార్మర్ను పొలాల మధ్యలో ఉన్న దానిని వేరొక చోటికి మార్చాలని వారు కోరుతున్నారు.

# హైందవ పండుగల ఆరంభం..తొలి ఏకాదశి సంరంభం.

**- నేడు తొలి ఏకాదశి తో ఆలయాల్లో సందడి**

**సూర్య,రాయికల్**

అనంత ఫలాన్ని ఇచ్చే పుణ్యప్రదాయిని తొలి ఏకాదశి. ఈ పర్వదినం ఉపవాస ప్రధాన పండుగ. ఆషాడ మాసంలో (జూన్ – జూలై) శుక్ల పక్షం (చంద్రుని వృద్ధి దశ) సమయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడే సమాజం ద్వారా ఆచరించే ఏకాదశికి తొలి ఏకాదశి అని పేరు. ఈ ఏకాదశిని దేవ శయని ఏకాదశి లేదా హరి శయనీ ఏకాదశి అని కూడా పిలుస్తారు. చాతుర్మాస్ వ్రత్ (హిందూమతంలో నాలుగు పవిత్ర నెలలు) రోజు నుండి ప్రారంభమవుతుంది. దేవతల రాత్రి సమయం ఈ రోజు ప్రారంభమవుతుంది. ఈ రోజు నుండి విష్ణువు నిద్రపోతాడని నమ్ముతారు.

తొలి ఏకాదశి రోజున మొదటి వర్షాలు కురిసిన తర్వాత విత్తనాలు విత్తడం ప్రారంభించ డం వల్ల ఈ పండుగ రైతు సమాజానికి ఎంతో ప్రాముఖ్యతనిస్తుంది. ఆ రోజు ఘనంగా విందు ఏర్పాటు చేస్తారు. ఈరోజు పేదలకు, పిల్లలకు భోజనం పెట్టడం వల్ల శ్రీహరి విష్ణువు అనుగ్రహం లభిస్తుందని,వైష్ణవ దేవాలయాలలో ఇప్పటికీ చాలా ప్రాముఖ్యత ఉంది.

### తొలి ఏకాదశి విశిష్టత..

హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి. ఈ పర్వదినంతోనే మన పండగలు మొదలవుతాయి. వరసగా వినాయక చవితి, దసరా, దీపావళి, సంక్రాంతి పండగలు వస్తాయి. హైందవ



సంస్కృతిలో తొలి ఏకాదశికి విశేష స్థానముంది. దీన్ని 'శయనైకాదశి' అని, 'హరి వాసరం', 'పేలాల పండగ' అని కూడా పిలుస్తారు.

**తొలి ఏకాదశి పండగ విశిష్టత..**

ఒక ఏడాదిలో 24 ఏకాదశుల్లో వస్తాయి. వీటిలో ఆషాఢ శుద్ధ ఏకాదశిని 'తొలి ఏకాదశిగా'గా పిలుస్తారు. పురాణాల ప్రకారం.. శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై నాలుగు నెలల పాటు శయనిస్తాడు. అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో వచ్చే ప్రబోధినీ ఏకాదశి ఆయన తిరిగి మేల్కొంటాడు. ఈ నాలుగు నెలల్ని చాతుర్మా సాలుగా వ్యవహరిస్తారు. తొలి ఏకాదశి నుంచి 4 నెలల పాటు చాతుర్మాసదీక్షను ఆచరిస్తారు. ఈ నాలుగు నెలలు స్వామివారు పాతాళ లోకంలో బలి చక్రవర్తి వద్ద ఉండి కార్తీక పౌర్ణమి నాడు తిరిగి వస్తాడని పురాణగాథ ఒకటి ప్రాచుర్యంలో ఉంది.

**భక్తితో పాటు.. శరీరానికి ఆరోగ్యం..**

ఉత్తరాయణంలో కంటే దక్షిణాయనంలో పర్వదినాలు ఎక్కువగా వస్తాయి. వాతావరణంలో మార్పులు అధికంగా సంభవించే కాలం కూడా ఇదే. కాబట్టి ఈ కాలంలో ఆరోగ్య పరిరక్షణా నియమాలు ఆచరించాలి. అందువల్ల ఈ కాలంలో పెద్దలు వ్రతాలు, పూజలు ఆచరించాలని నిర్దేశించారు. అంటే తొలి ఏకాదశి ఉపవాస దీక్ష ఆరోగ్య పరంగానూ మనకు మేలు చేస్తుందని నమ్మకం. కృతయుగంలో మురాసురుడనే రాక్షసుడు.. బ్రహ్మ వరంతో దేవతలను, రుషులను హింసించాడని మరో కథ ప్రాచుర్యంలో ఉంది. ఆ రాక్షసుడితో శ్రీమహావిష్ణువు వెయ్యేళ్లు పోరాడి, అలసిపోయి ఓ గుహలో విశ్రాంతి తీసుకుంటుండగా శ్రీహరి శరీరం నుంచి ఓ కన్య ఆవిర్భవించి,ఆ రాక్షసుణ్ని అంతం చేసిందట. ఇందుకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఆ కన్యను వరం కోరుకోమనగా తాను విష్ణుప్రియగా లోకం చేత పూజలు అందుకోవాలని కోరుకుందట. అందుకే ఈ రోజు చేసే దానధర్మం పవిత్రమైనది, పుణ్యమైనదిగా పరిగణించబడుతుంది. ప్రజలు ధాన్యాలు,ఆహారం,పుస్తకాలు,విద్యా సామగ్రి, వ్యవసాయ పనిముట్లు మరియు బట్టలు దానం చేస్తారు. పశుపక్ష్యాదులకు ఈరోజు ఆహారం ఇవ్వడం వల్ల పుణ్యం లభిస్తుందని పురాణాలు తెలుపుతున్నాయి. తొలి ఏకాదశి తొలి పండగను హిందువులందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వైష్ణవ దేవాలయాల్లో పూజలు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. తొలి ఏకాదశి పురస్కరించుకొని వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడ నున్నాయి.

## ప్రత్యేక పోలీసులకు ప్రత్యేక ఫోన్ నెంబర్లు

**-ఏసిపి మడత రమేష్**

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని బ్లూ కోర్ట్, పెట్రో కార్ పోలీసు సిబ్బందికి ప్రత్యేక మొబైల్ ఫోన్ నెంబర్లు కేటాయించినట్లు గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రామగుండం సీపీ ఆదేశాల మేరకు బ్లూ కోర్ట్, పెట్రో కార్ డ్యూటీ చేస్తున్న సిబ్బందికి పర్మినెంట్ మొబైల్ నెంబర్లు ఉండాలనే ఉద్దేశంతో కొత్త నెంబర్లను కేటాయించడం జరిగిందని చెప్పారు. ఈ ఫోన్ నెంబర్ లలో డ్యూటీలో ఏ సిబ్బంది ఉన్న నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని, బ్లూ కోర్ట్ వారికి 9959822621, 9676942622, 9032942623, పెట్రో కార్ సిబ్బంది కి 6309242624 ఫోన్ నెంబర్ కేటాయించినట్లు తెలిపారు. అదే విధంగా బ్లూ కోర్ట్ సిబ్బందికి నైట్ టైం లో గస్తీ నిర్వహిస్తున్నప్పుడు చీకటి ప్రదేశంలో ఇబ్బంది కలగకుండా ఉండేందుకు టార్చ్ లైట్లు ఇవ్వడం జరిగిందని, రాత్రి వేళల్లో గ స్తీ నిర్వహించే పోలీసులు లాఠీలు తీసుకువెళ్లాలని ఏసిపి సూచించారు. ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో పోలీసు సిబ్బందికి ఇచ్చినటువంటి మొబైల్ ఫోన్ లు, ట్యాబ్లు, దయల్ 100 ఫోన్లు వర్షానికి పాడవకుండా సిబ్బందికి ఆయన బ్యాగులు అందజేశారు. విధినిర్వహణలో పూర్తిగా బాధ్యతాయుతంగా పోలీసు సిబ్బంది వారికి కేటాయించిన విధులను నిర్వర్తించాలని, ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందించాలని ఆదేశించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఏ.ఇంద్రసేనారెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## 18వ తేదీన చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**-రాష్ట ఉపాధ్యక్షులు భూపాల్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థకి కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18వ తేదీన నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమం ను జయప్రదం చేయాలని తెలంగాణ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ అన్నారు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గనిలో ఉదయం డివిజన్ సహాయ కార్యదర్శి వేణుగోపాల్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ మాట్లాడుతూ, తెలంగాణలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని ఈ నెల 21వ తేదీ నుంచి పెద్ద ఎత్తున సింగరేణి పరిరక్షణ కోసం అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తున్నామని, ఈ నెల 18వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ లోని కొత్త బొగ్గు బ్లాక్ లను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేసే కార్యక్రమాన్ని సింగరేణి కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లాలోని శ్రావణ పల్లి బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థకు కేటాయించాలని, లేనిపక్షంలో తెలంగాణ వ్యాప్తంగా సింగరేణి బొగ్గు అగ్గి రాసుకుంటుందని మరో తెలంగాణ ఉద్యమ పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ–3 డివిజన్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, అడ్రియాల ఫిట్ సెక్రటరీ దేవర రవికుమార్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ సదానందం, డివిజన్ నాయకులు వెంకటేశ్వర్లు, అహ్మద్ పాషా, వేణు, తిరుపతి, మనోహర్, ఫిట్ కమిటీ సభ్యులు రంజిత్,హాబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ గురుకుల పాఠశాలలో ని సమస్యలు పరిష్కరించాలి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని ఒడ్డెలింగాపూర్ గ్రామం లో గల ఎస్టీ గురుకుల పాఠశాలను మంగళవారం ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పాఠశాల లోని వివిధ రకాల సమస్యలను కాయితి శంకర్ దృష్టికి తీసుకు రాగా,స్పందించిన ఆయన రాయికల్ ఎం.పి.డి.ఓ చిరంజీవికి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు వేల్పుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆరెస్ పట్టణ అధ్యక్షునిగా అనిల్ కుమార్

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన ఎలిగేటి అనిల్ కుమార్ ను బీఆరెస్ పట్టణ అధ్యక్షునిగా నియమిస్తూ నియామక పత్రాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావసంత సురేష్, మాజీ మార్కెట్ చైర్మన్ లోకబాపురెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ అనిల్ కుమార్ గతంలో ఆరు సంవత్సరాలు రాయికల్ మండల బీఆరెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా పార్టీకి సేవాలందించి,ప్రస్తుతం అతని సతీమణి బీఆరెస్ పార్టీ తరుపున కౌన్సిలర్ గా సేవలు అందిస్తుండడంతో పార్టీ ఆయన సేవలు గుర్తించి, పట్టణ పార్టీ బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు. అనంతరం అనిల్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పై పోరాటం చేస్తూనే,పార్టీ కోసం కష్టపడతానని ఎలాంటి వ్యక్తిగత విషయాల జోలికి పోకుండా ఖచ్చితమైన ప్రతిపక్ష పాత్రను బీఅరెస్ కార్యకర్తలతో కలిసి పోషిస్తామని తెలిపారు. ఇట్టి నియామకానికి కృషి చేసిన జిల్లా పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు కి,మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వసంతసురేశ్ కి,ఎమ్మెల్సీ రమణ కి,లోకా బాపురెడ్డికి,రాయికల్ పట్టణ కౌన్సిలర్లకు,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తాను ఈ స్థాయిలో ఉండటానికి కారణమైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అనిల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 26 నుండి హైదరాబాద్ లో జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్ ను మంగళవారం హుజురాబాద్ పట్టణంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆవిష్కరించింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మాచర్ల రాజు గౌడ్ మాట్లాడుతూ అధునాతన ఫోటో కెమెరాలను ఆ ఎక్స్పో ద్వారా ఫోటోగ్రాఫర్లకు పరిచయం చేస్తారని, ఫోటోగ్రాఫర్లకి కొత్త మెలకువలు కూడా నేర్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సిరి రవి, సలహాదారు కేదార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మ చందు, హుజురాబాద్ మండల ప్రధాన కార్యదర్శి ఎండి. యాకుబ్ అలీ, కోశాధికారి తలకొక్కుల హరి ప్రసాద్, రాజేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## దేశంలోనే తొలి త్రీడి డ్రాయింగ్ పుస్తకానికి కాపీరైట్ హక్కులు పొందిన త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణ .

**-దేశానికి గర్వకారణమని అభినందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

2020లో అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణ రచించి, చెన్నై సంస్థ ద్వారా ప్రచురణ చేసిన దేశంలోనే తొలి త్రీడి డ్రాయింగ్ పుస్తకానికి కాపీరైట్ హక్కులు పొందారు. భారతదేశపు ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, కాపీరైట్ సంస్థ అధికారులు, కృష్ణ కి కాపీరైట్ రిజిస్టర్ అధికారి జారీ చేసిన అధికారిక ధ్రువపత్రాన్ని పంపారు. దేశం గర్వపడేలా త్రీడీ ఆర్ట్ పట్ల కృష్ణ చేస్తున్న కృషిని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ పుస్తకం తను దేశానికి తన వంతుగా చేసిన ఒక బాధ్యత, సేవ అని, తనకు కాపీరైట్ హక్కులు రావడం చాలా గర్వంగా ఉందని, దేశంలో త్రీడి ఆర్ట్ అభివృద్ధికి తొలి అడుగని త్రీడీ ఆర్టిస్ట్ కృష్ణ అభిప్రాయ పడ్డారు

## కాంగ్రెస్ వాళ్లు చేసేది మూరెడు,చెప్పేది బారెడు

**సూర్య,రాయికల్6**

కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయికల్ పట్టణంలో చేసిన అభివృద్ధి మూరేడు అయితే చెప్పుకునేది బారెడు అని బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు. రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు మాట్లాడే మాటలు గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు ఉందనీ,తాము అన్నది సరిగా అర్థం చేసుకోక వాళ్ళ నాయకున్నే విమర్శించినట్లు భావించటం సరికాదు అన్నారు. అభివృద్ధి అన్నది నిరంతర ప్రక్రియ అని, అది ఈ ఎలక్షన్ల కారణంగా గత ఎనిమిది నెలల కాలంలో అభివృద్ధి వెనకబడుతుందన్న ఉద్దేశ్యం తో మాత్రమే చెప్పటం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాం లో ఎంత అభివృద్ధి చేశామో ప్రజలకు తెలుసు అని, కోటి రూపాయలతో శ్మశాన వాటిక అభివృద్ధి నడుస్తుండగానే, కేవలం 3 లక్షలతో ఒక హైమాస్టైటు,బోర్ వేసి మేమే అభివృద్ధి చేసినట్లు చెప్పుకోవడం శోచనీయమన్నారు. ఈ వ్యవహారం చూస్తుంటే విత్తు ఏసి పొత్తు కూడిన విధంగా ఉందన్నారు. ఇప్పటికైనా నాయకుల మెప్పు కోసం కాకుండా,ప్రజల మెప్పు కోసం కలిసి కట్టుగా పనిచేద్దాం అని బీఆరెస్ నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కాంతారావు,శ్రీధర్ రెడ్డి,మహేష్ గౌడ్,మహేందర్,నాయకులు సత్యనారాయణ,గణేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

